తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

మాజీమంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 19 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకునంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు సంబంధించి హరీశ్‌రావు పిలుపునివ్వడంతో పరిస్థితిని పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 270 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | గురువారం, ఆగస్టు 20, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

విదేశాలకు సీఎం రేవంత్ రెడ్డి - షెడ్యూల్, కీలక భేటీలు..!!

ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన ఖరారైంది. ఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి హాజరవ్వనున్న ఆయన.. అనంతరం అదే రోజు సాయంత్రం బ్రిటన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి అమెరికాకు వెళ్లనున్నారు. మొత్తం 11 రోజుల పాటు సాగే ఈ పర్యటనలో అధికారికంగా పలు సమావేశాలు.. విశ్వ విద్యాలయా ల్లో భేటీలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 రోజుల పాటు విదేశాల్లో పర్యటించనున్నారు. సీఎం రేవంత్ ఢిల్లీ లో పార్టీ అత్యున్నత విధాయక మండలి సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొంటున్నారు. ఆ తరువాత విదేశాలకు వెళ్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా యూకే, యూఎస్ లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పలువురు ఉన్నతాధికారులు కూడా సీఎంతో పాటు వెళ్తున్నారు. 11 రోజుల పర్యటన అనంతరం ఈనెల 30న వారు హైదరాబాద్‌కు చేరుకుంటారు. యూకే పర్యటనలో భాగంగా ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ మరియు లండన్ యూనివర్సిటీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. అలాగే, ప్రసిద్ధ బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించడంతో పాటు, ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్‌కు హాజరవుతారుతెలంగాణలో రెండు రోజుల్లో ఆ భూముల సమస్య పరిష్కారం: రేవంత్ స్ట్రిక్ట్ ఆదేశాలు వరుస సమావేశాలు.. నిర్ణయాలు ఈ నెల 23న ఆగస్టు 23న ఆయన అమెరికాకు పయనం కానున్నారు. అమెరికాలో హార్వర్డ్, ఎంఐటీ క్యాంపస్‌ల సందర్శన అమెరికాలో తన పర్యటనలో భాగంగా బోస్టన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ మరియు ఎంఐటీ క్యాంపస్‌లను సీఎం సందర్శిస్తారు. అంతేకాకుండా, నార్త్‌ఈస్టర్న్ మరియు వర్జీనియా టెక్ యూనివర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఏర్పాటు చేసే ప్రత్యేక 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను కలుసుకుంటారు. ఈ విదేశీ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టంగా ఆగస్టు 27, 28 తేదీల్లో గ్లోబల్




సీఈవోలు, వెంచర్ క్యాపిటలిస్టులు మరియు బహుళజాతి సంస్థల అధిపతులతో పారిశ్రామిక రౌండ్‌టేబుల్ సమావేశాలు జరగనున్నాయి. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు మరియు మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా సీఎం ఈ చర్చలు నిర్వహించనున్నారు.

ఖర్గే అధ్యక్షతన ప్రారంభమైన సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన అగ్రనేతలు



న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం బుధవారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సమావేశానికి పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీడబ్ల్యూసీ సభ్యులు.. కేసీ వేణుగోపాల్, పి.చిదంబరం, వీరప్ప మొయిలీ, అంబికా సోనీ, జైరామ్ రమేశ్, సచిన్ పైలట్, దామోదర రాజనర్సింహ, దిగ్విజయ సింగ్, ఎన్.రఘువీర రెడ్డి, పల్లంరాజుతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నీట్ పేపర్ లీక్‌తోపాటు విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహంపై ఈ భేటీలో చర్చించనున్నారని తెలుస్తోంది.అలాగే అయోధ్య రామమందిర విరాళాల 'చోరీ' ఆరోపణలపై పోరాటం చేసేందుకు ఈ సమావేశంలో కార్యాచరణకు రూపకల్పన జరగనుందని సమాచారం. మరోవైపు వచ్చే ఏడాది 7 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా అనుసరించాల్సిన వ్యూహంపై సమీక్షించనున్నారు. ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, గోవా, మణిపూర్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన అంశాలపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం వీడీ సతీశన్, హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు హాజరయ్యారు.నీట్ పేపర్ లీక్ అంశంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాంగ్రెస్ జనతా పార్టీ దేశవ్యాప్త ఆందోళన చేపట్టింది. ఈ ఆందోళనకు విద్యార్థులతో ప్రతిపక్షాలు కూడా మద్దతు తెలిపాయి. దీంతో జులై 20వ తేదీన న్యూఢిల్లీలో ఛలో పార్లమెంట్ ర్యాలీకి కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చింది. దీంతో దేశ రాజధానిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.అలాగే పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో యాంటీ పేపర్ లీక్ బిల్లుతోపాటు పలు కీలక బిల్లులకు ఆమోదముద్ర పడింది. అయితే ఛలో పార్లమెంట్ ర్యాలీలో విద్యార్థులపై భద్రతా దళాలు జరిపిన లాఠీ ఛార్జ్‌కు ఆదేశాలు ఎవరు ఇచ్చారో పార్లమెంట్‌లో స్పష్టమైన ప్రకటన చేయాలంటూ కేంద్రాన్ని ప్రధాన విపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఆగస్టు 13వ తేదీన ఉభయ సభలు నిరవధిక వాయిదా పడ్డాయి.అయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఎలాగైనా ఇరుకున పెట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అదీకాక ఈ ఏడాది జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేరళలో మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను ఎన్నికల సంఘం చేపట్టింది. దీని ప్రభావం వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో పార్టీ గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాల కోసం చేపట్టాల్సిన విధి విధానాలను ఈ సమావేశంలో ఖరారు చేస్తారనే చర్చ సాగుతోంది.

ఉద్యోగులారా మీరు చేసే యుద్ధంలో మేమే ముందుంటాం: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లను సన్మానించిన కేంద్ర మంత్రిఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 27 నుండి ఉ ద్యోగ సంఘాల జేఏసీ చేపట్టిన పోరుబాటకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యోగులు, ఉ పాధ్యాయులు చేసే యుద్ధంలో బీజేపీ సైనికులే ముందుండి పోరాడేందుకు సిద్ధమన్నారు. ఈ యుద్ధంలో మీ కంటే ముందు మేమే ఉంటాం. పోలీసులు లాఠీఛార్జ్ చేస్తే ఆ దెబ్బలు మేమే తింటాం. తూటాలు పేలిస్తే ఆ తూటాలకు మేమే బలయ్యేందుకు సిద్ధం అని భరోసా ఇచ్చారు. జేఏసీలో ఒకరిద్దరు నాయకులు ప్రభుత్వానికి అమ్ముడుపోయి ఉ ద్యమాన్ని వాయిదా వేయడం పరిపాటిగా మారిందని, అట్లాంటి వాళ్లను ఇకపై జేఏసీలో కొనసాగించవద్దని కోరారు. గత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం, అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గ్రుహంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. సమాజానికి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి ఉద్యోగుల జేఏసీ పోరుబాటుకు మద్దతుగా మాట్లాడారు. కరీంనగర్ డెయిరీ విషయంలో రాజకీయ కోణంలో చూడొద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నా. సాఫీగా సాగుతున్న కరీంనగర్ డెయిరీ ని దెబ్బతీసి వాళ్ల ఆస్తులపై కన్నేయడం సరికాదు. లక్షలాది మంది రైతులకు మేలు చేసే సంస్థ. కక్ష సాధింపు చర్యలు సరికాదు. ఏదో ఒక పేరుతో బాగా నడిచే కరీంనగర్ డెయిరీని అప్రదిష్టపాల్జేసి రైతులకు అన్యాయం చేయాలని చూడటం దుర్మార్గం. ఒక వ్యక్తిని లక్ష్యం చేసుకుని వ్యవస్థను దెబ్బతీయడం దారుణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రత్యేకంగా ఈ డెయిరీపై ద్రుష్టి పెట్టాలి. న్యాయం చేయాలి. ప్రభుత్వం పక్షాన సాయం చేయకపోయినా ఫరవాలేదు దయచేసి అన్యాయం చేయొద్దని కోరుతున్నా.

గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి

కరీంనగర్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ



కరీంనగర్ : గోమాతను జాతీయ మాతగా గుర్తించాలని కోరుతూ నమో మిషన్ వందే గోమాతరం ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లో గోసమేత తిరంగా ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ గోమాతకు పూజలు నిర్వహించి, సుమారు 200 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీని ప్రారంభించారు. తెలంగాణ చౌక్ నుంచి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీలో సుమారు 600 మంది విద్యార్థులు, యువత, గోమాత ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. గోసంరక్షణ, దేశభక్తిపై అవగాహన కల్పిస్తూ గోమాతకు జాతీయ మాత హోదా కల్పించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆచార్య మద్విరాజ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, అనిల్ కుమార్ గౌడ్, జూపెల్లి ధీరజ్, వేణు, దీపక్, అదిశేష, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు ప్రజాపాలన - పల్లె పల్లెకు పొన్నం



హైదరాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసు కుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలన అంటే కార్యాలయాల్లో కూర్చొని పాలన చేయడం కాదు అని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన అని తెలియజేశారు. తన నియోజక వర్గంలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన ? పల్లె పల్లెకు పొన్నం' అనే కార్యక్ర మాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రతి మండలంలో వరుసగా గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా అందజేయాలని, ప్రతి సమస్యను రికార్డు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకు ంటామని వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, సంక్షేమం తదితర అంశాలపై గ్రామాల వారీగా సమీక్ష చేస్తామని, కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం, మరికొన్ని దీర్ఘకాలిక పరిష్కారం అవసరం ఉంటుందని, సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇరిగేషన్‌కు సంబం ధించిన దీర్ఘకాలిక సమస్యలపై రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ప్రోత్సహిస్తామని, సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేయడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. సబ్సిడీ, రుణ సదుపాయాలను ప్రజలకు వివరించి, అర్హులైన వారికి ప్రయోజనం అందేలా చూస్తామని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పొన్నం సూచించారు. దారుణం.. యువకుడి ప్రాణాలు తీసిన అతి వేగం.. ఓటర్లకు సంబంధించి వచ్చిన నోటీసులను పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 39వ డివిజన్ పోచమ్మవాడ ప్రాంతంలో రూ: 90 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ భూమిపూజ చేసి పనులు ప్రారంభం చేశారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ యుఐడిఎఫ్ నిధులతో ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్, కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు,ఎన్నం ప్రకాష్, దేవసాని సత్యనారాయణ, గాజ శివరాం, తాటి ప్రభావతి, అధికారులు, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

గురువారం, ఆగస్టు 20, 2026

ఉరికి బదులు ఇంజెక్షన్...

భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు చెప్పింది. భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై మరోసారి కీలక చర్చ తెరపైకి వచ్చింది. ఉరిశిక్షకు బదులుగా తక్కువ బాధాకరమైన, మరింత మానవీయమైన పద్ధతిని అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం, నిపుణుల పరిశీలన, న్యాయస్థానం ముందున్న రాజ్యాంగపరమైన ప్రశ్నలపై ఆధారపడనుంది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారిస్తోంది. న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఉరిశిక్ష విధానాన్ని సవాల్ చేశారు. ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం క్రూరమైన, అమానవీయమైన పద్ధతిగా మారే అవకాశం ఉందని ఆయన వాదించారు. మరణశిక్ష విధించిన వ్యక్తికి కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించే గౌరవంతో జీవించే హక్కు, దానికి అనుబంధంగా గౌరవప్రదమైన ప్రక్రియకు సంబంధించిన హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.పిటిషనర్ ప్రధానంగా ఉరిశిక్షకు ప్రత్యామ్నాయంగా ప్రాణాంతక ఇంజెక్షన్ వంటి పద్ధతులను పరిశీలించాలని కోరారు. అంతేకాకుండా కాల్చివేత, విద్యుదాఘాతం, గ్యాస్ ఛాంబర్ వంటి ఇతర పద్ధతులను కూడా తన పిటిషన్‌లో ప్రస్తావించారు. అయితే ఏ పద్ధతి నిజంగా తక్కువ బాధాకరమైనది, మానవీయమైనది అనే విషయాన్ని శాస్త్రీయ ఆధారాలతో పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదించారు.ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ పద్ధతుల అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టలేదు. గత విచారణల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, మరణశిక్ష అమలు కోసం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. వైద్య, న్యాయ రంగాలకు చెందిన నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.2026 జనవరి 22న జరిగిన విచారణలో సుప్రీంకోర్టు వెంటనే తుది తీర్పు ఇవ్వకుండా ఆదేశాలను రిజర్వ్ చేసింది. పిటిషనర్, కేంద్ర ప్రభుత్వం తమ లిఖితపూర్వక వాదనలు సమర్పించేందుకు మూడు వారాల సమయం ఇచ్చింది.ఇదిలా ఉండగా, ప్రస్తుత చట్టపరమైన వ్యవస్థలో మరణశిక్ష అమలు విధానం ఉరిశిక్షగానే కొనసాగుతోంది. పాత అతీఖఅలోని సెక్షన్ 354(5)కు సమానమైన నిబంధన ప్రస్తుతం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత లోని సెక్షన్ 393(5)లో ఉంది. మరణశిక్ష విధించిన వ్యక్తిని ఉరి ద్వారా మరణించే వరకు శిక్ష అమలు చేయాలని ఈ నిబంధన పేర్కొంటుంది. ఉరిశిక్ష రాజ్యాంగబద్ధతపై గతంలోనూ సుప్రీంకోర్టు పరిశీలన జరిపింది. 1983లో 'దీనా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం రాజ్యాంగబద్ధమేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పుడు పిటిషనర్ మాత్రం మారిన శాస్త్రీయ ప్రమాణాలు, మానవ హక్కుల దృక్పథం, గౌరవంతో కూడిన జీవితం అనే రాజ్యాంగ భావనల నేపథ్యంలో ఈ అంశాన్ని మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదిస్తున్నారు.అయితే ప్రత్యామ్నాయ పద్ధతిని అమలు చేయడం అంత సులభమైన నిర్ణయం కాదు. ఏ విధానం తక్కువ బాధాకరమైనది? దాన్ని శాస్త్రీయంగా ఎలా నిర్ధారించాలి? వైద్య నిపుణుల పాత్ర ఎంతవరకు ఉండాలి? మరణశిక్ష విధించిన వ్యక్తికి అమలు పద్ధతిని ఎంచుకునే అవకాశం ఇవ్వాలా? వంటి అనేక ప్రశ్నలకు సమాధానం అవసరం. అందుకే ఈ కేసు కేవలం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయం గురించిన వివాదంగా కాకుండా, మరణశిక్షను ఒక రాష్ట్రం ఎలా అమలు చేయాలి? శిక్ష అమలులోనూ మానవ గౌరవానికి స్థానం ఉందా? అనే కీలక రాజ్యాంగ ప్రశ్నగా మారింది.ప్రస్తుతం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయ పద్ధతిని సుప్రీంకోర్టు అధికారికంగా ఆమోదించిందని చెప్పడం సరికాదు. కేంద్రం పరిశీలన, నిపుణుల అభిప్రాయాలు, పిటిషనర్ వాదనలు, రాజ్యాంగపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ వ్యవహారంలో తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది.ఉరి తీయడానికి బదులుగా ప్రాణాలు తీసేందుకు తక్కువ నొప్పిని కలిగించే ప్రత్యామ్నాయ పద్ధతులను అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దేశంలో ఉరిశిక్ష అమలు విధానం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది.ఉరితీయడం అనేది చాలా బాధాకరమైన, అమానవీయమైన పద్ధతి అని పిటిషనర్, న్యాయవాది రిషి మల్హోత్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉరిశిక్ష అమలు చేసిన తర్వాత మరణించినట్లు ప్రకటించే మొత్తం ప్రక్రియకు 40 నిమిషాలకు పైగా పడుతుందని, అదే ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వడం లేదా కాల్చి చంపడం లాంటి పద్ధతుల ద్వారా ఐదు నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తవుతుందని ఆయన వివరించారు భవిష్యత్తులో శాస్త్రీయ, వైద్యపరమైన బలమైన ఆధారాలు లభిస్తే ఈ అంశాన్ని మరోసారి పరిశీలించే అవకాశం ఉందని తెలిపింది. ఉరిశిక్ష అమలులో ఉన్న ఇతర ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కావాలనుకుంటే ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది.దీనిపై కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి స్పందిస్తూ, ప్రత్యామ్నాయ పద్ధతులను పరిశీలించడానికి ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు కోర్టుకు తెలిపారు. కాగా 2025 అక్టోబర్ 15న జరిగిన విచారణలో పాత పద్ధతిని మార్చడానికి కేంద్రం సుముఖంగా లేకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.దోషులకు ఉరి లేదా ఇంజెక్షన్ విధానాల్లో ఒకదాన్ని ఎంచుకునే ఆప్షన్ ఇవ్వాలన్న ప్రతిపాదన ఆచరణాత్మకంగా సాధ్యం కాదని కేంద్రం అఫిడవిట్‌లో పేర్కొంది.

- ఎడిటర్

పైసాబజార్ ఉచిత క్రెడిట్ స్కోర్ కార్యక్రమం 6 కోట్ల మంది వినియోగదారులను చేరుకుంది

హైదరాబాద్ , 2026: భారతదేశంలోని ప్రముఖ ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ మార్కెట్‌ప్లేస్ పైసాబజార్ తన ప్లాట్‌ఫారమ్‌లో ఇప్పటివరకు 6 కోట్లకు పైగా వినియోగదారులు ఉచితంగా తమ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేశారని ప్రకటించింది. దేశవ్యాప్తంగా 850కి పైగా నగరాలు, పట్టణాల్లో వినియోగదారులను చేరుకోవడం ద్వారా, క్రెడిట్ అవగాహనను పెంపొందించడం, క్రెడిట్ అందుబాటును విస్తరించడం లక్షలాది మందిని క్రెడిట్-ఫిట్‌గా తీర్చిదిద్దాలనే పైసాబజార్ దశాబ్దకాల కట్టుబాటును ఈ మైలురాయి ప్రతిబింబిస్తోంది.

2017లో ఉచిత క్రెడిట్ స్కోర్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించినప్పటి నుంచి, ప్రతి భారతీయుడికి క్రెడిట్ సమాచారాన్ని సులభంగా, అందుబాటులో ఉండేలా, ఉపయోగకరంగా అందించడంపై పైసాబజార్ దృష్టి సారించింది.

గత పదేళ్లుగా పైసాబజార్ సాంకేతికత, వినియోగదారుల విద్య బ్రాండ్ కార్యక్రమాల్లో నిరంతరం పెట్టుబడులు పెట్టి దేశవ్యాప్తంగా క్రెడిట్ అవగాహనను మరింత విస్తరించింది.

పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ, "6 కోట్ల మంది వినియోగదారులను చేరుకోవడం, మరింత క్రెడిట్ అవగాహన కలిగిన మరియు క్రెడిట్-ఫిట్ భారతదేశాన్ని నిర్మించాలనే మా లక్ష్యంలో ఒక కీలక మైలురాయి. ఇకపై ప్రతి వినియోగదారుడు తన క్రెడిట్ ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతో కొనసాగించేలా సహాయపడటంపై మా దృష్టి ఉంటుంది. అది క్రెడిట్ చరిత్రను నిర్మించుకోవడమైనా, క్రెడిట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడమైనా లేదా సరైన ఆర్థిక ఉత్పత్తులను పొందడమైనా -- ప్రతి దశలో వారికి తోడ్పడతాం. సాంకేతికత మరియు డేటా ఆధారిత విశ్లేషణలను ఉపయోగించి, కోట్లాది భారతీయులకు క్రెడిట్‌ను మరింత పారదర్శకంగా, సమగ్రంగా మరియు శక్తివంతంగా మార్చేందుకు మా కృషి కొనసాగుతుంది."

అని తెలిపారు.

క్రెడిట్ అందుబాటును విస్తరించడంలో భాగంగా క్రెడిట్ ప్రోగ్రెషన్ కూడా పైసాబజార్ ముఖ్య కార్యక్రమాల్లో ఒకటి. ముఖ్యంగా ఇప్పటివరకు ఎలాంటి క్రెడిట్ చరిత్ర లేని న్యూ-టు-క్రెడిట్ వినియోగదారులకు సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు వంటి క్రెడిట్ బిల్డర్ ఉత్పత్తులను అందించడం ద్వారా, వారు బలమైన క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించుకొని భవిష్యత్తులో అధికారిక రుణాలను సులభంగా పొందేలా చేస్తోంది. సాంకేతికత ఆధారిత వినూత్నతలు మరియు డేటా ఆధారిత విశ్లేషణలతో పైసాబజార్ తన ప్లాట్‌ఫారమ్‌ను నిరంతరం అభివృద్ధి చేస్తూ, క్రెడిట్ నిర్వహణను మరింత సులభతరం మరియు అందుబాటులోకి తీసుకొస్తోంది. క్రెడిట్-ఫిట్ భారతదేశాన్ని నిర్మించాలనే తన ప్రధాన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు పైసాబజార్ కట్టుబడి ఉంది.

కళాశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రతిరోజు మెనూ సక్రమంగా అమలు చేయాలి

వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలి

భద్రాచలం కలెక్టర్ మృనాల శ్రేష్ట



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు19 తెలంగాణ పవర్ : అధ్యాపకులు సమయపాలన పాటించి స్థానికంగా ఉండి విద్యార్థినిలకు చక్కటి విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట సంబంధిత ప్రిన్సిపాల్ కు సూచించారు.

బుధవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కళాశాల తరగతి గదులు, డార్మెటరీ రూమ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలు టాయిలెట్ రూమ్స్, వంటశాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కాసేపు లెక్చరర్ పాత్ర పోషించి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను విద్యార్థినిలచేత అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చి చదువుకుంటున్నందున విద్యార్థినిలు చదువు పైనే దృష్టి సారించాలని, సెల్ ఫోన్లలో చాటింగ్ చేయడం మెసేజ్లు పంపడం వంటి అలవాట్లు చేసుకోవద్దని, మీ తల్లిదండ్రులు మీ మీద నమ్మకముతో హాస్టల్లో చేర్పించి బాగా చదివి ప్రయోజకులు అవుతారని అనుకుంటూ ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి అత్యుత్తమ మార్కులతో పాసై మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.

ఆడపిల్లల కళాశాల ఉన్నందున బయట వారు ఎవరు లోపలికి రాకుండా వాచ్మెన్ 24 గంటలు కాపలా ఉండేలా సంబంధిత వార్డెన్ ప్రిన్సిపాల్ చూసుకోవాలని, విద్యార్థినిలు ఎవరు కళాశాల విడిచిపెట్టి బయటకు వెళ్లకూడదని తీరిక దొరికినప్పుడల్లా చదువుపైనే దృష్టి పెట్టాలని అన్నారు. కళాశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా పాటించాలని వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు తాజా కూరగాయలతోటే వంట చేసి వేడిగా ఉన్నప్పుడే సమయానుకూలంగా విద్యార్థినిలకు ఆహారం వడ్డించాలని అన్నారు.

పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం పిచ్చి మొక్కలు సైడ్ కాలువలలో పూడికలు తీయించి వర్షపు నీరు బయటకు వెళ్ళిపోయేలా చూడాలని నీరు నిల్వ ఉండటం వలన దోమలు ప్రబలి విద్యార్థినిలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఏఎన్ఎం 24 గంటలు పిల్లలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని విద్యార్థినీలు ఎవరు రాత్రిపూట బయటికి రాకూడదని అన్నారు.

కళాశాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రిన్సిపాల్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో కళాశాల ప్రాంగణంలో ఉన్న బోరును మరమ్మతు చేసి మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ మరియు అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జహీరాబాద్ ఆగస్టు 19: వార్షిక తనిఖీలలో భాగంగా జహీరాబాద్ రూరల్ పిఎస్ టౌన్ సర్కిల్ కార్యాలయాలను బుధవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు.కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు.స్టేషన్ రికార్డులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. డీఎస్పీ సైదాతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. స్టేషన్ ఆవరణలో స్వాధీనపరచుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనానికి సంబంధిత క్రైమ్ నెంబర్ రాయాలని, కేసు సంబంధిత ఆస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, మిస్సింగ్ కేసులు మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అస్తి సంబంధిత నేరాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను (క్రైమ్ ప్రోన్ ఏరియాలు) బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, పగలు-రాత్రి బీట్ విధులలో నిఘా పెంచాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్,



సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్-1 నుండి పార్ట్-5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సీసీటీఎన్ఎస్-2.0లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి వర్టికల్ వారీగా విధులు కేటాయించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు సూచించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరిస్తామనే భరోసా కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలు తెలిసి ఉండాలని, పగలు, రాత్రి బీట్ విధులలో తనిఖీ చేస్తూ, ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్‌డేట్ చేయాలన్నారు. పాపిలాన్ డివైస్ ను వినియోగిస్తూ, అనుమానిత వ్యక్తుల తనిఖీ చేస్తూ, వేలిముద్రలను ద్వారా పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలనివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాలలో రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేరాల ఛేదనలో, నియంత్రణలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి దాబా, పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా యజమానులకు సూచించాలని ఆదేశించారు. జహీరాబాద్ ప్రాంతం ఇతర రాష్ట్రాలతో సరిహద్దును కలిగి ఉండటం వలన అక్రమ రవాణ జరగడానికి అవకాశం ఉందని, రాష్ట్ర సరిహద్దులలో నిఘా కట్టుదిట్టం చేయాలని, నాకబంది నిర్వహిస్తూ, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు సూచించారు. డీఎస్పీ సైదా నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, సర్కిల్ ఎస్ఐ లు ఉన్నారు.

రాజగోపాల్ రెడ్డి కొత్త పార్టీనా.. కాంగ్రెస్ పై తిరుగుబాటా

నల్గొండ, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు మరోసారి పెద్ద దుమారాన్నే రేపాయి. బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైంది , రాజకీయాలను మార్చే శక్తి నాకుంది అంటూ ఆయన చేసిన కామెంట్లు, కొత్త పార్టీ పెడతారా లేక స్వపక్షంపైనే తిరుగుబాటా అనే ఉత్కంఠను రేకెత్తించాయి. కాంగ్రెస్‌లో దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను పక్కనపెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి కీలక పదవులు కట్టబెడుతున్నారని రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా సీమాంధ్ర కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో ప్రభుత్వం నడుస్తోందని ఆయన వ్యాఖ్యానించడం నేరుగా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశ్నించడమే. కేబినెట్ విస్తరణ ఆలస్యం కావడం, తన కీలక అనుచరులకు ప్రాధాన్యత దక్కకపోవడం పట్ల ఆయనలో గూడుకట్టుకున్న తీవ్ర అసంతృప్తికి ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి.రాజగోపాల్ రెడ్డి సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే, ఆయన ప్రెజర్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట. గతంలో మునుగోడు ఉపఎన్నిక సమయంలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరడం, ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మళ్లీ కాంగ్రెస్ గూటికి రావడం ఆయన రాజకీయ వ్యూహాల్లో భాగమే. ప్రభుత్వం ఏర్పాటై ఇంతకాలమవుతున్నా తనను మంత్రివర్గంలోకి తీసుకోకపోవడంతో, అధిష్ఠానంపై ఒత్తిడి పెంచి రాబోయే కేబినెట్ విస్తరణలో బెర్త్ ఖరారు చేసుకోవడానికే ఇటువంటి తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారనే ప్రచారం బలంగా ఉంది.తమిళనాడు తరహా రాజకీయ మార్పు తెస్తా, కొత్త రాజకీయ శక్తులను ప్రోత్సహిస్తా అని ఆయన అనడం కొత్త పార్టీ వైపు సంకేతాలు ఇచ్చినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త పార్టీ పెట్టడం అంత సులభం కాదు. బయటకు వస్తే ఎమ్మెల్యే సభ్యత్వం రద్దవుతుంది. రాజగోపాల్ రెడ్డికి నల్గొండ జిల్లాల్లో పట్టు ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా సొంతంగా ఒక పార్టీని నడిపించే వ్యూహాత్మక నిర్మాణం, పార్టీ క్యాడర్ బలం తక్కువ.

యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ రూపురేఖలు మార్పు

- రూ.630 కోట్లతో 50 కి.మీ. మేర మోడల్ రోడ్లు
- 80 కి.మీ. డ్రైనేజీ.. స్కైవాక్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు
- రూ.80 కోట్లతో ఘన వ్యర్థాల నిర్వహణ



కరీంనగర్, ఆగస్ట్ 19: యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ నగరాన్ని అభివృద్ధిలో రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కమిషనర్ ప్రపుల్ దేశాయ్, మున్సిపల్ అధికారులతో సమావేశమై అభివృద్ధి ప్రతిపాదనలను సమీక్షించారు.

యూసీఎఫ్ నిధులతో రూ.630 కోట్లతో 50 కి.మీ. మేర 40కి పైగా మోడల్ రోడ్లు నిర్మించనున్నారు. జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ వద్ద మూడు ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు, బస్‌స్టేషన్ వద్ద స్కైవాక్ నిర్మించనున్నారు. ట్రాఫిక్ జంక్షన్ల అభివృద్ధితో పాటు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయనున్నారు.

వర్షపు నీటి సమస్యకు పరిష్కారంగా 80 కి.మీ. మేర స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.130 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. డంపింగ్‌యార్డుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.80 కోట్లతో ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ ప్రాజెక్టును చేపట్టనున్నారు.

ప్రతిపాదనలపై సంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్.. కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన సాంకేతిక అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అనుమతులు రాగానే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ రూపురేఖలు మారుతాయని పేర్కొన్నారు.

అంతకుముందు కోతిరాంపూర్ 39వ డివిజన్ పోచమ్మవాడలో రోడ్లు, డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

రేవంత్‌రెడ్డి సర్కార్ రహదారుల నిర్మాణానికి పెద్దపీట
రూ.150 కోట్లతో పెద్దపల్లి బైపాస్ నిర్మాణం



తెలంగాణ రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆధునాతన రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు పెద్దపీట వేస్తోందని, గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు-- భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా రూ.47 కోట్లతో సుల్తానాబాద్ నుంచి పెద్దాపూర్ వరకు రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. కోమటిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని, రాష్ట్రవ్యాప్తంగా రూ.36 వేల కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూనే రెండున్నరేళ్లలో రాష్ట్రంలోని రహదారులను మెరుగుపరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకి మరో రెండుసార్లు అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలను కోరారు. పెద్దపల్లి పట్టణానికి రూ.150 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.

తెలంగాణను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతాం: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రాష్ట్రంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లికి బైపాస్ రోడ్డు నిర్మించలేదని విమర్శించారు. సుల్తానాబాద్‌కు కూడా అతి త్వరలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణలోని రహదారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, వచ్చే రెండున్నరేళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు.

ఏడాదిలోగా పెద్దపల్లి బైపాస్ పూర్తి చేస్తాం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ మంత్రుల సహకారంతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న రెండేళ్లలో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, సింగిల్‌విండో చైర్మన్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ సౌధ వద్ద ఉద్యోగుల భారీ నిరసన

హైదరాబాదు, ఆగస్టు 19, 2026: రాష్ట్రంలోని విద్యుత్ పనివారు, చేతివృత్తి కార్మికులు, పదవీ విరమణ పొందినవారు నేడు హైదరాబాదులోని విద్యుత్ సౌధ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేశారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల ఉమ్మడి చర్యాసమితి ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది.

రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన కార్మికులు ప్రభుత్వం, యాజమాన్యాలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.

ప్రధాన కోర్కెలు:

1. జీతభత్యాల సవరణ-2026: వేతనాల సవరణ గురించి చర్చించడానికి ఉద్యోగ సంఘాలతో కూడిన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి
2. ప్రైవేటు అప్పగింత రద్దు: యాదాద్రి ఉష్ణ విద్యుత్ కేంద్రంలోని బొగ్గు నిర్వహణ, బూడిద నిర్వహణ పనులను ప్రైవేటు వారికి ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ పనులను అనుభవం ఉన్న శాశ్వత సిబ్బందితోనే చేయించాలి
3. చేతివృత్తి కార్మికులకు న్యాయం: పాత సేవా నియమాల ప్రకారం చేతివృత్తి కార్మికులకు పదోన్నతి, సీనియారిటీ, సమాన ఫలాలు ఇవ్వాలి
4. పెన్షన్, భవిష్య నిధి: 1999 నుండి 2004 మధ్య ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్, సాధారణ భవిష్య నిధి సౌకర్యం తిరిగి ఇవ్వాలి
5. ఖాళీ ఉద్యోగాల భర్తీ: ప్రసార, పంపిణీ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను



వెంటనే భర్తీ చేసి పనిభారం తగ్గించాలి

వీటితో పాటు రైతులకు అనుకూల విద్యుత్ విధానం, వైద్య సౌకర్యాలు, బదిలీల విధానం, విద్యుత్ ఉత్పత్తి, ప్రసార వ్యవస్థ బలోపేతం చేయాలని కూడా కోరారు.

నాయకులు అన్నారు: "ఇవి కేవలం ఉద్యోగుల సమస్యలు కావు. ఇవి విద్యుత్ రంగ భవిష్యత్తుకు సంబంధించినవి. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అన్ని కోర్కెలను సానుకూలంగా పరిష్కరించాలి"

బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు భూమి పూజ
చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
భక్తుల సౌకర్యార్థమే 13వ వార్డులో బతుకమ్మ తెప్ప ఏర్పాటు



వేములవాడ, ఆగస్టు19: వేములవాడ పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని కట్ట కాలువ వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వార్డు కౌన్సిలర్ మూడపల్లి నిలమ్మతో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సమయంలో మహిళలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకే ఈ తెప్పను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధిలో అన్ని విధాలుగా సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అయన వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని సూచించారు.

? కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కొండ రాజశేఖర్, కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, కాశ శ్రీనివాస్, ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ ఏఈ అనన్య, టీఓ అన్వేష్ పాల్గొని పనుల వివరాలను పరిశీలించారు. అలాగే కోఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్, సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు సాయిని అంజయ్య, వెదిర రాజేశంలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించి ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాకేష్ దేశ్పాండే మరియు రాష్ట్ర కార్యదర్శి కరుణశ్రీ లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెనుభూతంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అందుకుగానుఈనెల 23వ తేదీన జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 60 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మరియు న్యాయశాఖ ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొన్నారు

బొగ్గు నాణ్యత, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి
డైరెక్టర్ (పిడిపి) కొప్పుల వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 19 తెలంగాణ పవర్ : మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, గని అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. తేదీ బుధవారం మణుగూరు ఏరియాలో అధికారిక పర్యటనలో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి పీకేఓసీ-4, ఎంఎన్‌జీఓసీ వ్యూ పాయింట్లు పీకేఓసీ-2 బొగ్గు బెంచ్లను సందర్శించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా పీకేఓసీ-4, ఎంఎన్‌జీఓసీ వ్యూ పాయింట్ల నుంచి గని కార్యకలాపాలను పరిశీలించిన డైరెక్టర్, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, ఓవర్‌బర్డెన్ తొలగింపు భారీ యంత్రాల పనితీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పీకేఓసీ-2 బొగ్గు బెంచ్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న బొగ్గు వెలికితీత పనులను పరిశీలించారు. ఓసీ-2 సంప్‌లో నిల్వ ఉన్న సుమారు 290 కోట్ల గ్యాలన్ల నీటిని, డెలివరీ పైప్‌లైన్ల ద్వారా త్వరితగతిన డీవాటరింగ్ చేసేందుకు అవసరమైన పంపులను హైర్ చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గనిలో నీటి తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఎంఎన్‌జీఓసీకి సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో అవసరమైన సమన్వయం చేసుకుంటూ, పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే పీకేఓసీ-2 నుంచి కేఎన్‌హెచ్‌పీ/కేఎచ్‌సీహెచ్‌పీ వరకు ఏర్పాటు చేస్తున్న కన్వేయర్ బెల్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కన్వేయర్ బెల్ట్ పై ఏర్పాటు చేయనున్న డస్ట్ సప్రెషన్ సిస్టమ్‌కు సంబంధించిన టెండర్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు, దుమ్ము నియంత్రణకు అవసరమైన చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

అనంతరం డైరెక్టర్(పిడిపి) కొప్పుల వెంకటేశ్వర్లు



జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మణుగూరు ఏరియాలో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచి రోజుకు 40,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణా చేసే స్థాయికి చేరుకోవాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం గని కార్యకలాపాల్లో సమన్వయం పెంచడంతో పాటు అందుబాటులో ఉన్న యంత్రాలు, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. బొగ్గు ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని డైరెక్టర్ స్పష్టం చేశారు. బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సింగరేణి బొగ్గుపై వినియోగదారుల్లో ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణ ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని డైరెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి సురక్షిత వాతావరణంలో విధులు నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం డి. వెంకట రామారావు, ఏజిషఎం(ఐఈడ్ల్) సిహెచ్ రాంబాబు, ఏజ్లిఎం(పర్సనల్) ఎస్. రమేశ్, ఏరియా ఇంజినీర్ మధన్ నాయక్, ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస చారి, ఏజిఎం(కేపియూజి) జే. వేణు మాధవ్, ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్‌జీఓసీ ఈ. శ్రీనివాస్, ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, డీజీఎం (సివిల్) జి. శివ ప్రసాద్, క్వాలిటీ హెచ్ఓడీ నాగరమేష్, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్, మేనేజర్ ఆపరేషన్స్ పీకేఓసీ-4 రమణారెడ్డి, మేనేజర్ ఆపరేషన్స్ పీకేఓసీ-2 సురేశ్ కుమార్, మణుగూరు ఓసి-2 మేనేజర్ పి. శ్రీరంగ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, పర్యావరణ అధికారి జే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే. స్వప్న, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కమలంలో భారీ పెరుగుతున్న ఆశావాహులు



హైదరాబాద్, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)గతేడాది ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయాలు నమోదు చేసి అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లకు గట్టి ఝలక్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ.. రాబోయే ఎమ్మెల్సీ పోరుకు సిద్ధమవుతోంది. నల్గొండ?వరంగల్?ఖమ్మం, మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం పావులు కదుపుతోంది. అయితే ఎన్నికల వ్యూహాల కంటే ముందే పార్టీలో టికెట్ల లొల్లి, అంతర్గత కుమ్ములాటలు తెరపైకి రావడం కాషాయ శిబిరంలో కాకరేపుతోంది.గత ఏడాది కరీంనగర్?మెదక్?నిజామాబాద్?ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి చింతపండు అంజిరెడ్డి, అలాగే మెదక్?కరీంనగర్?ఆదిలాబాద్?నిజామాబాద్ ఉపాధ్యాయ స్థానం నుంచి ఎం. కొమరయ్య ఘన విజయం సాధించి పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అయితే, ఆ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నుంచే మొదలైన అంతర్గత అసంతృప్తి ఇప్పుడు తాజా ఎమ్మెల్సీ పోరులో మరింత తీవ్రరూపం దాలుస్తోంది. పార్టీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలా లేక ఇతర పార్టీల నుంచి వచ్చిన తాజా నేతలకు అవకాశం కల్పించాలా? స్థానిక నేతలకు ఇవ్వాలా లేక బయటి వ్యక్తులను రంగంలోకి దించాలా? అన్న రెండు ప్రధాన ప్రశ్నలు నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ స్థానం బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారింది. దాదాపు ఆరు లక్షల మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో అగ్రవర్ణాలు, పట్టణ విద్యావంతులే బీజేపీకి ప్రధాన బలం. ప్రస్తుతం ఇక్కడ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణీదేవి 2021లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ స్థానాన్ని గతంలో అంటే 2015లో నాటి బీఆర్ఎస్ హవాలోనూ గెలుచుకున్న ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు.. ఆ తర్వాతి ఎన్నికల్లో వాణీదేవి చేతిలో స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.ఈసారి ఇక్కడి నుంచి పీవీ నరసింహారావు మనవడు, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ బరిలోకి దిగాలని భావిస్తున్నారు. అమెరికాలో పీజీ ఇంజనీరింగ్ చదివిన విద్యావంతుడిగా, పార్టీ సంస్థాగత బలోపేతానికి పనిచేసిన నాయకుడిగా ఆయన తన వాదనను బలంగా వినిపిస్తున్నారు. మరోవైపు పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, న్యాయవాది ఎన్. మల్లా రెడ్డి కూడా ఎప్పటినుంచో పార్టీని నమ్ముకున్న విధేయుడిగా తనకు అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అయితే, సమీకరణాలు మారితే స్వయంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావే మళ్లీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని లేదా అనూహ్యంగా మరొకరి పేరు తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.నల్గొండ?వరంగల్?ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలోనూ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. సీనియర్ నాయకులు ఎస్. ప్రకాశ్ రెడ్డి, జి. మనోహర్ రెడ్డి, జి. ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు టికెట్ రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావులతో కూడిన కమిటీ అభ్యర్థుల పేర్లను పరిశీలించి హైకమాండ్ ఆమోదానికి పంపనుంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని పార్టీ అధిష్ఠానం చెబుతున్నప్పటికీ, గ్రూపు రాజకీయాలు, లాబీయింగ్ అధిపత్యం ప్రదర్శిస్తున్నాయి. సాధారణ ఎన్నికలతో పోలిస్తే పట్టభద్రుల ఎన్నికలకు ప్రతిసారీ ఓటర్ల నమోదు కొత్తగా జరగాల్సి ఉంటుంది. కనీసం మూడేళ్ల క్రితం డిగ్రీ పూర్తి చేసిన గ్రాడ్యుయేట్లను పెద్ద ఎత్తున ఓటర్లుగా నమోదు చేయించడమే తమ ప్రధాన వ్యూహమని పార్టీ భావిస్తోంది. విద్యార్థి ఉద్యమాలు తమ గెలుపుపై ప్రభావం చూపబోవని నాయకత్వం ధీమాగా ఉన్నప్పటికీ, అంతర్గత అసమ్మతిని చక్కదిద్ది, బలమైన కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహాలను అధిగమించి కాషాయ జెండాను ఎగరేయడం బీజేపీకి నిజమైన సవాలే.

తెలంగాణలో నిరుద్యోగులకు ఊరట

వయోపరిమితి రెండేళ్ల పెంపు!

హైదరాబాద్, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్రంలో యూనిఫామ్ ధరించి సమాజానికి సేవ చేయాలనే లక్షల మంది నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయంతో భారీ ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా నోటిఫికేషన్ల ఆలస్యం, కరోనా తదనంతర పరిణామాల వల్ల వయసు మించిపోయి ఆందోళన చెందుతున్న అభ్యర్థుల విన్నపాలను ప్రభుత్వం సానుకూలంగా మన్నించింది. ఈ క్రమంలోనే వివిధ యూనిఫామ్ సర్వీసెస్ శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని అదనంగా మరో రెండేళ్లు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తాజా జీవో నెంబర్ 122 ప్రకారం రాష్ట్రంలోని ఏడు ప్రధాన యూనిఫామ్ శాఖల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు లభించనుంది. ఇప్పటికే మే 18, 2026 నుంచి ప్రభుత్వం ఐదేళ్ల వయోపరిమితి పెంపును అమలు చేస్తోంది. ఇప్పుడు దానికి అదనంగా మరో రెండేళ్లు జోడించడంతో అభ్యర్థులకు లభించే మొత్తం వయోసడలింపు ఏకంగా 7ఏళ్లు చేరింది. దీని వల్ల వయసు పైబడి పోటీకి దూరమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు మళ్లీ ప్రాణం పోసినట్టు అయ్యింది.ఈ వయోపరిమితి పెంపు వర్తించే ప్రధాన శాఖలు ఏంటంటే... తెలంగాణ పోలీస్ శాఖ అయిన సివిల్ ఎస్ఐ కానిస్టేబుల్, ఏఆర్, టీఎస్ఎస్పీ , కమ్యూనికేషన్స్ పోస్టులకు వర్తిస్తుంది. అగ్నిమాపక శాఖలోని ఫైర్‌మెన్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్స్ పోస్టులకు ఇది అమలు అవుతుంది. జైళ్ల శాఖ డిప్యూటీ జైలర్, వార్డర్ పోస్టుల్లో వర్తింపజేస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ, రవాణా శాఖ, అటవీ శాఖలోని ఉద్యోగాలకు కూడా వర్తింపజేస్తారు.

ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది?

ఈ వయోపరిమితి పెంపు నిర్ణయం కేవలం భవిష్యత్‌లో వచ్చే నోటిఫికేషన్లకే పరిమితం కాదు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పోలీస్ నియామక ప్రక్రియకు కూడా ఈ ఏడేళ్ల సడలింపు వర్తిస్తుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. దీంతో ఇప్పటికే అప్లై చేయలేకపోయిన అభ్యర్థులకు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి అవకాశం కల్పించే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో సామాన్య కేటగిరీ అభ్యర్థులతోపాటు రిజర్వేషన్ వర్గాల వారికి కూడా గరిష్ఠ వయస్సు గణనీయంగా పెరిగింది.

ఉద్యోగ హోదా	బేసిక్ వయోపరిమితి	పాత సడలింపు	కొత్త సడలింపుతో కలిపి ఎంతకొత్త	గరిష్ఠ అర్హత వయసు
పోలీస్ కానిస్టేబుల్	22 ఏళ్లు	27 ఏళ్లు	+7 ఏళ్లు	29 ఏళ్లు
సబ్‌ఇన్స్‌పెక్టర్	25 ఏళ్లు	30 ఏళ్లు	+7ఏళ్లు	32 ఏళ్లు
ఫారెస్ట్ బీట్ ఆఫీసర్	31 ఏళ్లు	36 ఏళ్లు	+7ఏళ్లు	38 ఏళ్లు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు పై పేర్కొన్న ఏడేళ్ల సడలింపుతోపాటు వారి కేటగిరీకి వర్తించే అదనపు 5 ఏళ్ల మినహాయింపు కూడా అందుబాటులో ఉంటుంది. దీని వల్ల రిజర్వేషన్ అభ్యర్థులకు కానిస్టేబుల్ పోస్టులకు గరిష్టంగా 34 ఏళ్ల వరకు, ఎస్ పోస్టులకు 37 ఏళ్ల వరకు పోటీ పడే అవకాశం లభిస్తుంది.

సంక్షేమ పథకాలు చుట్టూ దుమారం

హైదరాబాద్, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సంక్షేమ పథకాల చుట్టూ తీవ్ర దుమారం రేగుతోంది. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం అమలవుతున్న ప్రతిష్టాత్మక కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందంటూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఊరూరా కాంగ్రెస్ నేతలను నిలదీయాలని, లబ్ధిదారుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.ఈ పథకాలపై ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులే తాజా రాజకీయ వివాదానికి ప్రధాన ఆజ్యం పోశాయి. 2014 నుంచి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలకు అసెంబ్లీ చట్టబద్ధత లేదంటూ ఒక న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, ఆ జీవోలపై స్టే విధిస్తూ చెల్లింపులను నిలిపివేయాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం తరపున సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం వల్లే కోర్టు స్టే ఇచ్చిందని, కోర్టు వ్యవహారాన్ని సాకుగా చూపి రూ. 1,00,116 ఆర్థిక సాయం అందించే పథకాలను పూర్తిగా ఎత్తివేసే ఆలోచనలో కాంగ్రెస్ ఉందని బీఆర్ఎస్ నేతలు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.ఈ వివాదం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఇందుకు పలు కీలక అంశాలు కారణమవుతున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ కల్యాణ లక్ష్మి సాయంతో పాటు 'తులం బంగారం' ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చాక నిబంధనల రూపకల్పన, ఖజానాపై పడే అదనపు భారం తదితర కారణాలతో ఈ హామీ పూర్తిస్థాయిలో పట్టాలెక్కకపోవడం ప్రతిపక్షానికి రాజకీయ అస్త్రంగా మారింది. బోగస్ లబ్ధిదారులను ఏరివేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టడం వల్ల వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో పడి చెల్లింపుల్లో జాప్యం జరిగింది. దీనిని బీఆర్ఎస్ పథకం నిలిపివేతగా ప్రచారం చేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రాండ్‌గా నిలిచిన కేసీఆర్ కిట్, రైతుబీమా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం క్రమంగా పక్కన పెడుతోందనే రాజకీయ విమర్శను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యూహాన్ని గులాబీ పార్టీ అమలు చేస్తోంది.క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలిస్తే, ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేస్తున్నట్లు ఎక్కడా అధికారికంగా ప్రకటించలేదు. వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా ఈ పథకాలకు నిధుల కేటాయింపులు కూడా కొనసాగుతున్నాయి.హైకోర్టు స్టే వ్యవహారంలోనూ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ నేతలు కొట్టిపారేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులను అధిగమించడానికి త్వరలోనే పటిష్టమైన కౌంటర్ దాఖలు చేసి, అవసరమైతే చట్టసభ ఆమోదంతో పథకానికి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సంక్షేమాన్ని తాము మరింత పారదర్శకంగా అమలు చేయాలని చూస్తుంటే, బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది.తెలంగాణలో మహిళా ఓటు బ్యాంకు అత్యంత కీలకం కావడంతో, కల్యాణ లక్ష్మి వంటి పథకంపై జరుగుతున్న ఈ యుద్ధం కేవలం సంక్షేమానికి సంబంధించినది మాత్రమే కాదు.. పూర్తిస్థాయి రాజకీయ ఆధిపత్య పోరాటంగా మారింది. కోర్టులో ప్రభుత్వ కౌంటర్, తులం బంగారం అమలుపై అధికార పక్షం ఇచ్చే స్పష్టతే ఈ రగడకు ముగింపు పలకనుంది.

కాంగ్రెస్ ను కబళిస్తున్న 22 ఏ

హైదరాబాద్, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)తెలంగాణలో రిజిస్ట్రేషన్ల చట్టం-1908లోని సెక్షన్ 22-ఎ పేరిట జరుగుతున్న వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతోంది. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్, అసైన్డ్, సీలింగ్ మిగులు భూముల పరిరక్షణ పేరిట చేపట్టిన రెవెన్యూ రికార్డులను అప్ డేట్ ప్రక్రియలో క్షేత్రస్థాయి అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ఏకంగా లక్షలాది మంది సామాన్య, మధ్యతరగతి ప్రజల ప్రైవేటు ఆస్తులు నిషేధిత జాబితాలోకి చేరిపోయాయి. జీవితకాల కష్టార్జితంతో చట్టబద్ధమైన అనుమతులతో కొనుగోలు చేసుకున్న సొంత ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లపై రాత్రికి రాత్రే నిషేధిత ముద్ర పడటం సామాన్యుడి గుండెల్లో పిడుగుపాటులా మారింది.ఈ సంక్షోభం తీవ్రత ప్రధానంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలోనే అత్యధికంగా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 22-ఎ జాబితాలో చేరిన ఆస్తుల్లో దాదాపు 54 శాతానికి పైగా కేవలం మేడ్చల్-మల్కాజ్‌గిరి , రంగారెడ్డి , సంగారెడ్డి , హైదరాబాద్ కోర్ సిటీ జిల్లాల్లోనే ఉన్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, చందానగర్, ఉప్పల్ వంటి అత్యంత కీలకమైన నివాస ప్రాంతాల్లోని లక్షకు పైగా ప్రాపర్టీలు ఈ జాబితాలో చిక్కుకుపోయాయి. వీటి మార్కెట్ విలువ రూ. లక్ష కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ప్రాపర్టీలపై రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బ్యాంకులు రుణాలు, మార్ట్‌గేజ్‌లను ఆపివేయడం రియల్ ఎస్టేట్ మరియు బ్యాంకింగ్ రంగాల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది.అత్యవసర వైద్య ఖర్చులు, పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్ల కోసం తమ ఆస్తులను అమ్ముకుందామనుకున్న వేలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద లబోదిబోమంటున్నారు. అధికారుల తప్పిదం వల్ల ప్రైవేటు ఆస్తులు ఈ జాబితాలోకి ఎక్కగా, ఇప్పుడు మళ్లీ ప్రజలే తమ ఆస్తులను 22-ఎ నుంచి తొలగించాలంటూ కలెక్టరేట్లు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి రావడం తీవ్ర అన్యాయం. తమ తప్పేమీ లేకుండా పౌరులే దరఖాస్తు చేసుకోవాలనడం, ప్రజాపాలన పేరిట ప్రజలను మరోసారి దళారీ వ్యవస్థల కోరల్లోకి నెట్టడమే అవుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ తీవ్ర వ్యతిరేకతను గమనించిన రెవెన్యూ మంత్రి అధికారుల తప్పిదాలకు క్షమాపణలు చెప్పి, హైలెవల్ కమిటీ, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అయితే కేవలం సారీ చెప్పడంతోనో, మొక్కుబడి కమిటీలతోనో ఈ సమస్య పరిష్కారం కాదు. గతంలో హైకోర్టు ఆదేశాల ద్వారా నిషేధిత జాబితా నుంచి క్లియర్ అయిన భూములను కూడా రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయకపోవడం అధికారుల క్షమించరాని నేరం. ప్రజలు దరఖాస్తు చేసుకునే వరకు వేచిచూడకుండా, ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన సుమోటో'గా డిజిటల్ డేటాను ప్రక్షాళన చేసి అన్ని ప్రైవేట్ రిజిస్టర్డ్ లేఅవుట్లను వెంటనే విడుదల చేయాలి.ప్రజాస్వామ్యంలో భూమి, సొంతిల్లు అనేది ప్రతి పౌరుడి భావోద్వేగంతో ముడిపడిన అత్యంత సున్నితమైన అంశం. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్, ఇలాంటి సున్నితమైన ఆస్తి హక్కుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల నుంచి తిరుగుబాటు తీవ్రంగా ఉంటుంది. ఈ 22-ఎ సమస్యను కాలయాపన చేయకుండా తక్షణమే పూర్తిగా పరిష్కరించకపోతే, అది ప్రభుత్వంపై తీవ్ర ప్రజావ్యతిరేకతకు దారితీసి కాంగ్రెస్ పార్టీ పునాదులనే కదిలించే ప్రమాదం ఉంది.

సైబరాబాద్ పరిధిలో భారీ సైబర్ మోసం..

రూ 1 కోటి రికవరీ చేసిన పోలీసులు..

హైదరాబాద్ ,సైబరాబాద్ పరిధిలో భారీ సైబర్ మోసం వెలుగుచూసింది. ఈ కేసులో పోలీసులు కోటి రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ సీపీ రమేష్ మాట్లాడుతే బాస్ పేరిట నకిలీ వాట్సాప్ మెసేజ్ లో అకౌంటెంట్ ..1 కోటి నష్టపోయారు. బాదితుడి పిర్యాదు లో సైమర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసారు. 10 రోజుల్లోనే 1 కోటి సొమ్మును స్వాధీనం చేసుకుని బాధితుడికి అందించారని అన్నారు.లక్నోకు చెందిన ప్రధాన నిందితుడు దీపక్ కుమార్ (37) అరెస్ట్ అయ్యాడు. ఆగస్టు 4న మోసం జరగ్గా.. వేగవంతంగా స్పందించి ఆగస్టు 8న నిందితుడిని పట్టుకున్నారు. కోర్టు ఉత్తర్వులతో కేవలం ఒక్క రోజులోనే బాధితుడి ఖాతాకు తిరిగి రూ. 1 కోటి డిపాజిట్ అయింది. అత్యవసర డబ్బు పంపాలంటూ ఆఫీసర్లు/బాస్ల పేరుతో వచ్చే మెసేజ్లను నమ్మవద్దని సూచించారు.

ఎకరం సాధ్యమేనా

హైదరాబాద్, ఆగస్టు 19, (న్యూస్ పల్స్)2014 ఎన్నికలకు ముందు అప్పటి టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన హామీలలో దళితులకు 3 ఎకరాల భూమి హామీ ఒకటి. అయితే, ఇది పూర్తి స్థాయిలో అమలు కాలేదు. దీంతో, కాంగ్రెస్, బీజేపీలు ఆ విషయంపై కేసీఆర్ ను నిలదీశాయి. అయితే, తాము దళితులందరికీ 3 ఎకరాల స్థలం ఇస్తామని చెప్పలేదని, స్థలం లభ్యతను బట్టి ఇస్తామని కేసీఆర్ మాట దాటేశారు. రాష్ట్రంలో స్థలాలు సరిపడినన్ని లేవు కాబట్టి ఆ పథకం పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నది గులాబీ పార్టీ నేతల వాదన. కట్ చేస్తే?తాజాగా తన తండ్రి తరహాలోనే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించిన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి భూమి అంటే వ్యాపార లావాదేవీలే అని, కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని కవిత అన్నారు. పేదల అసైండ్ భూములనే ప్రభుత్వం లాక్కొని ప్రాజెక్టులకు ఇస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' అని, చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆమె ఆరోపించారు.సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ఈ ప్రభుత్వం లాక్కుందని, సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే, కవిత ఇచ్చిన హామీ ప్రాక్టికల్ గా అమలు చేయడం సాధ్యం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భూ పంపిణీ హామీ విషయంలో కేసీఆర్ చేసిన పొరపాటే కవిత చేస్తున్నారా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.తెలంగాణ రాజకీయ వేదికపై మరోసారి అత్యంత సున్నితమైన, ప్రభావవంతమైన భూమి అంశం తెరపైకి వచ్చింది. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రకటించిన 'భూ లక్ష్మి' పథకం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త రచ్చకు తెరలేపింది. ప్రతీ పేద కుటుంబానికి ఎకరం భూమిని పంచుతామని, పార్టీ మేనిఫెస్టోలో కూడా పొందుపరుస్తామని కవిత చేసిన ప్రతిపాదన కేవలం ఒక సంక్షేమ హామీ మాత్రమే కాదు.. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లను ఒకేసారి ఆత్మరక్షణలోకి నెట్టే పక్కా వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి రాష్ట్ర అవతరణ తొలి నాళ్ల వరకు దళితులకు మూడెకరాల భూమి నినాదం కేసీఆర్ రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించింది. అయితే, అధికారంలోకి వచ్చాక భూముల లభ్యత లేకపోవడం, మార్కెట్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వం కొనుగోలు చేయలేక ఆ పథకాన్ని ఆదిలోనే అటకెక్కించింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కేవలం రెండు వేల ఎకరాల పంపిణీతోనే ఆ స్కీమ్ ముగిసిపోయింది. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే, జాతీయ రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చే క్రమంలో కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కుటుంబానికి రూ. 10 లక్షల పూర్తి సబ్సిడీ ఇచ్చే 'దళితబంధు'ను తెరపైకి తెచ్చారని విమర్శలు ఉన్నాయి. అయితే ఆ పథకం బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించడమే కాకుండా, స్థానిక ప్రజాప్రతినిధుల కమిషన్ల దందా ఆరోపణలతో బీఆర్ఎస్‌కు రాజకీయంగా భారీ నష్టాన్నే మిగిల్చింది.గత చేదు అనుభవాలను, వైఫల్యాలను సరిగ్గా అంచనా వేసిన కవిత..

ఈసారి సోషల్ జస్టిస్ పేరిట రీ-డిస్ట్రిబ్యూషన్ అజెండాను చేతుల్లోకి తీసుకున్నారు. గతంలో తాము ఇప్పటికే ప్రకటించిన పాంచజన్యంలోని ఉచిత ప్రైవేటు విద్య, ఉచిత ప్రైవేటు వైద్యం హామీల సాధ్యాసాధ్యాలపై విపక్షాలు ప్రశ్నలు కురిపిస్తున్న వేళ, ఈ భూ లక్ష్మి బాంబు పేల్చడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది.గత పాలకులు చేతులెత్తేసిన అంశాన్ని తాము పక్కా అధ్యయనం, నిపుణులు, మేధావుల మేధోమథనం తర్వాతే మేనిఫెస్టోలో చేర్చామని ఆమె స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, భూదాన్ భూముల్లోనే లెక్కలేకుండా పోయిన దాదాపు లక్ష ఎకరాలను వెలికితీస్తే పేదలకు పంచడం అసాధ్యమేమీ కాదని ఆమె లెక్కలు చూపుతున్నారు. సీడ్ కంపెనీల బినామీ భూములు, అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకునే రాజకీయ సంకల్పం ఉంటే భూపంపిణీ సాధ్యమేనన్నది ఆమె వాదన.ఈ ప్రకటన ద్వారా కవిత ఒకే దెబ్బకు రెండు పిట్టలను కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధి లోపం వల్లే భూ పంపిణీ జరగలేదని చెప్పడం ద్వారా బీఆర్ఎస్ హయాం నాటి వైఫల్యాలను గుర్తుచేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ఇస్తామని, కానీ చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే ఈ భూపంపిణీని చేపట్టాలని డిమాండ్ చేయడం ద్వారా ప్రస్తుత పాలక పక్షాన్ని ఇరుకున పెట్టడం కవిత లక్ష్యంగా కనిపిస్తోంది. పేదల భూములను ప్రాజెక్టులు లేదా ఇతర అవసరాల పేరుతో లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించడం ద్వారా గ్రామీణ, పేద వర్గాలకు బలమైన భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్రంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత తరుణంలో, ఎకరం భూమి హామీ క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతుందనేది పాలనాపరంగా పెద్ద సవాలే. కానీ, రాజకీయంగా మాత్రం ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఇబ్బందికరమైన పరిణామమే. పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం అనే రెండు బలమైన భావోద్వేగ అంశాలను కలుపుతూ కవిత విసిరిన ఈ 'భూ లక్ష్మి' పాచిక రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ సమీకరణాలను ఏ మేరకు మలుపు తిప్పుతుందో వేచి చూడాలి.


50 ఏళ్లలో ఎవరూ చేయని పని..

బ్రాహ్మణపల్లిలో ప్రతి వీధికి ఓ గుర్తింపుసర్పంచ్ ఈది కనకతార వినూత్న శ్రీకారం.

గ్రామ పాలనలో కొత్త ఒరవడి

బోనకల్,గత 50 ఏళ్లుగా ఎంతో మంది పాలకులు వచ్చారు.. వెళ్లారు.. కానీ ఎవరూ పట్టించుకోని ఓ వినూత్న కార్యక్రమానికి బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీకారం చుట్టారు. బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ ఈది కనకతార ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి వీధి రోడ్డుకు ప్రత్యేక నంబర్ కేటాయిస్తూ చర్యలు చేపట్టారు.గ్రామంలో ఇప్పటివరకు వీధులకు ప్రత్యేక గుర్తింపు లేకపోవడంతో ఆయా ప్రాంతాలను గుర్తించడంలో ప్రజలు, ఇతరులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది. ఈ నేపథ్యంలో ప్రతి వీధికి ప్రత్యేక రోడ్ నంబర్ కేటాయించడం ద్వారా గ్రామంలోని ప్రతి ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాల ప్రస్తుతం సర్పంచ్ ఈది కనకతార ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్య గ్రామ అభివృద్ధిలో చిన్నదిగా కనిపించినా.. భవిష్యత్‌లో గ్రామ పరిపాలనను మరింత క్రమబద్ధీకరిం చేందుకు ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.ప్రతి వీధికి నంబర్ ఉండటంతో గ్రామంలో చిరునామాల గుర్తింపు సులభతరం కావడంతో పాటు అత్యవసర సేవలు, పోస్టల్ సేవలు, ప్రభుత్వ సేవలు అందించే సమయంలో కూడా ప్రయోజనం కలగనుందని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఆయా వీధులను గుర్తించడం సులభతరం కానుంది.

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నడు : జీవన్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనీ నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన సోదరులు అనుముల తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి డైరెక్టర్‌లు ఉన్నారని అన్నారు.ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ నగరంతోపాటు, రంగారెడ్డి జిల్లాలోని భూములను ఆక్రమించుకుంటోదని జీవన్‌రెడ్డి ఆరోపించారు. వాళ్లు తలుచుకుంటే ఏ భూమినైనా తమ సొంతం చేసుకుంటున్నారని విమర్శించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడుతూ సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రికి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు

దేశాధ్యక్ష ఎన్నికలు నిర్వహించండి.. ఉక్రెయిన్ మాజీ రక్షణమంత్రి డిమాండ్



కీవ్: ఉక్రెయిన్‌లో దేశాధ్యక్ష ఎన్నికలను నిర్వహించాలని ఆ దేశ మాజీ రక్షణశాఖ మంత్రి మైఖేల్ ఫెడొరోవ్ తెలిపారు. ఎన్నికలపై జెలెన్‌స్కీ విధించిన బ్యాన్‌ను ఎత్తివేయాలని ఆయన కోరారు. గత నెలలోనే ఫెడొరోవ్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. వాస్తవానికి ఆయనపై ప్రభుత్వం వేటు వేసింది. 2024 మే నెలలో జెలెన్‌స్కీ అయిదేళ్ల టర్మ్ ముగిసింది. కానీ కొత్త ఎన్నికలను నిర్వహించేందుకు ఆయన తిరస్కించారు.రష్యాతో 2022 ఫిబ్రవరి నుంచి యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో మార్షియల్ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. ఉక్రెయిన్ టాప్ కమాండర్లతో యుద్ధం విషయంలో వ్యూహాత్మక విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఫెడొరోవ్‌ను ఇటీవల తప్పించారు. ఫెడొరోవ్ తన వీడియో సందేశంలో జెలెన్‌స్కీ సర్కారును తప్పుపట్టారు. అవినీతి పెరిగిపోయిందని, బాధ్యత.. పాదర్శకత లేదని ఆరోపించారు. ప్రభుత్వం వ్యవస్థీకత సంక్షోభంలోకి వెళ్తోందన్నారు.

యూఏఈపై ఇరాన్ మిస్సైల్ దాడి.. ఇరాన్‌తో అన్ని వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు రద్దు



ఇరాన్ యుద్ధం ఇంకా కొనసాగుతున్న వేళ పొరుగునే ఉన్న యూఏఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌తో ఉన్న అన్ని వ్యాపార, వాణిజ్య ఒప్పందాల్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. తాజా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ తమపై వరుసగా మిస్సైల్ దాడులకు దిగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం వెల్లడించింది. “యూఎస్-ఇరాన్ యుద్ధం కారణంగా స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ఇరాన్‌తో అన్ని రకాల వాణిజ్య, వ్యాపార, ఆర్థిక ఒప్పందాల్ని రద్దు చేసుకుంటున్నాం.తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నిర్ణయం అమలవుతుంది” అని ఇరాన్ విదేశాంగా శాఖ ప్రకటించింది. ఇరాన్ వరుసగా చేస్తున్న మిస్సైల్ దాడులే ఇరాన్ ఈ నిర్ణయం తీసుకునేందుకు కారణం. యూఏఈ సహా గల్ఫ్ దేశాలకు చెందిన షిప్పింగ్ రూట్లపై ఇరాన్ వరుసగా బాలిస్టిక్ మిస్సైళ్లతో దాడి చేస్తోంది. అయితే, యూఏఈలో ఉన్న డిఫెన్స్ సిస్టమ్స్ వాటిని గుర్తించి ధ్వంసం చేస్తున్నాయి. తాజాగా ఒక మిస్సైల్ యూఏఈ సరిహద్దు జలాల్లో పడగా, ఇంకోటి దేశంలోనే పడింది. తమ నౌకా మార్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడికి దిగిందని యూఏఈ వెల్లడించింది. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయెలి బకాయే ఈ ఆరోపణల్ని కొట్టిపారేశారు. ఇవి ఆధారం లేని ఆరోపణలు అని, వీటివల్ల ప్రాంతీయ విశ్వాసం దెబ్బతింటుందని ఎస్మాయెలి అన్నారు.ఈ అంశంపై యూఏఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే అక్కడి ప్రజలకు ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. మిస్సైల్ దాడికి అవకాశం ఉందని, ప్రజలు సురక్షితంగా ఇండ్లలోనే ఉండాలని ఆ అలర్ట్ సారాంశం. అయితే, కొంతసేపటికే ఆ అలర్ట్‌ను అధికారులు ఎత్తివేశారు. మరోవైపు హార్ముజ జలసంధి విషయంలో ఇంకా ఉద్రిక్తత కొనసాగుతోంది. అమెరికాతో ఒప్పందం కుదిరే వరకు జలసంధి మూసి ఉంటుందని ఇరాన్ ప్రకటించింది. అయితే, జలసంధి తమ ఆధీనంలోనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఏకే-47 వినియోగంపై ఆర్జేడీ ర్యాలీ..

తేజస్వీ యాదవ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పాట్నా: నీట్ లీక్ వివాదంపై బీహార్‌లో విద్యార్థుల నిరసన సందర్భంగా ఒక పోలీస్ ఏకే-47తో కాల్పులు జరుపడంపై 'రాజ్ భవన్ మార్చ్'కు ఆర్జేడీ పిలుపునిచ్చింది. ఈ ర్యాలీకి నేతృత్వం వహించిన ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసనకు మద్దతుగా పాట్నాలో విద్యార్థుల నిరసనలు కొనసాగాయి. అయితే జూలై 25న సివాన్ జిల్లాలో ఒక పోలీస్ కానిస్టేబుల్ ఏకే-47తో నిరసనకారులపై కాల్పులు జరిపిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఈ సంఘటనపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బుధవారం 'రాజ్ భవన్ మార్చ్'కు



ప్రతిపక్ష ఆర్జేడీ పిలుపునిచ్చింది.కాగా, తేజస్వీ యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఆర్జేడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీలో ఒక వ్యక్తి నకిలీ ఏకే-47 గన్ పట్టుకుని కనిపించాడు. రాజ్‌భవన్ వైపు వెళ్తున్న నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు వాటర్ క్యానన్లను ప్రయోగించారు. అలాగే తేజస్వీ యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత ఆయనను విడిచిపెట్టారు.అయితే విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, జైలుకు వెళ్లేందుకు కూడా భయపడబోమని తేజస్వీ యాదవ్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, నిరుద్యోగ నిర్మూలన, పరీక్షా పత్రాల లీకేజీల అరికట్టడం, పరీక్షలలో పారదర్శకత కోసం ఎల్లప్పుడూ గళమెత్తుతామని చెప్పారు. 'ఇదంతా సీఎం సామ్రాట్ చౌదరి ఆదేశాల మేరకే జరుగుతోంది. దీనివల్ల (వాటర్ క్యానన్ ప్రయోగం వల్ల) ఎలాంటి మార్పు ఉండదు. ప్రజలు చైతన్యవంతులై వీధుల్లోకి వచ్చారు. ఇక ప్రభుత్వం తలొగ్గక తప్పదు. ఇలాంటి ఎత్తుగడలు పని చేయవు' అని ఆయన అన్నారు.మరోవైపు తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని పాదయాత్రలో ఆర్జేడీ ఎంపీ మిసా భారతి కూడా పాల్గొన్నారు. బీహార్‌లో పేపర్ లీక్‌లు, నిరుద్యోగం, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తారు.'విద్యార్థులపై ఏకే 47 ప్రయోగించినట్లు బీహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అంగీకరించిందని మేం విన్నాం. నిరసనలో ఏకే 47 వాడకానికి ఎవరు అనుమతి ఇచ్చారని బీహార్ ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది' అని ఆమె అన్నారు.కాగా, సివాన్‌లో విద్యార్థుల నిరసనల సమయంలో పోలీస్ కానిస్టేబుల్ అభిషేక్ కుమార్ ఏకే-47తో కాల్పులు జరుపడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ కానిస్టేబుల్‌ను బీహార్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే సివాన్, భోజ్‌పూర్ జిల్లాల ఎస్పీలను బదిలీ చేసింది. సివాన్ ఎస్పీ పూరన్ కుమార్ ఝా పర్యవేక్షణలో ఏకే-47 రైఫిల్‌ను వినియోగించినట్లు ఆరోపణలు రావడంతో కొత్త పోస్టింగ్ కోసం ఆయనను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు.

కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం..

9 మంది బంగ్లాదేశీయుల దుర్మరణం



కోల్‌కతాలో తాజాగా ఓ హోటల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారుఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

ట్రక్ డ్రైవర్‌ను చంపి, వాహనానికి నిప్పు పెట్టిన యూపీ మహిళ అరెస్ట్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంపిలిభిత్ జిల్లాలో గత నెలలో జరిగిన ఒక ట్రక్ డ్రైవర్ హత్య)కేసును పోలీసులు ఛేదించారు. తాము ఏకాంతంగా ఉన్నప్పటి ప్రైవేట్ ఫోటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడనే కారణంతోనే ఓ మహిళ సదరు డ్రైవర్‌ను ఇనుప రాడ్డుతో కొట్టి చంపింది. ఆపై ప్రమాదంగా చిత్రీకరించేందుకు ట్రక్కుతో సహా తగులబెట్టింది. ఈ కేసుకు సంబంధించి 40 ఏళ్ల నిందితురాలిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. వివరాల్లోకి వెళ్తే.. రాంపూర్ జిల్లాలోని బిలాస్‌పూర్‌కు చెందిన అమన్‌దీప్ కౌర్ అనే మహిళ ట్రక్ డ్రైవర్ బల్విందర్ సింగ్‌ల మధ్య



గత రెండు మూడేళ్లుగా సంబంధం ఉంది. అయితే, తన వైవాహిక జీవితం దెబ్బతింటుందనే భయంతో ఆమె ఈ బంధాన్ని ముగించుకోవాలని అనుకుంది.కాగా, తన వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను కుటుంబ సభ్యులకు చూపిస్తానని, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బల్విందర్ ఆమెను బెదిరించినట్లు తెలిసింది. దీంతో బల్వీందర్‌ను ఎలాగైన అంతమొందించాలని నిర్ణయించుకుంది. జూలై 10వ తేదీన ధన్నా బాబా గురుద్వారా సమీపంలోని ఒక కాలువ వద్ద ట్రక్కులోనే వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఆ సమయంలో అమన్‌దీప్ కౌర్ ఇనుప రాడ్డుతో బల్విందర్ తలపై బలంగా కొట్టి ప్రాణాలు తీసింది. ఆ తర్వాత, బల్విందర్ మరణం ప్రమాదవశాత్తు జరిగిందని నమ్మించేందుకు ఆమె ట్రక్‌పై డీజిల్ పోసి నిప్పు పెట్టడంతో డెడ్‌బాడీ పూర్తిగా కాలిపోయింది. వివాహేతర సంబంధంలో ఏర్పడిన విభేదాలు , బ్లాక్‌మెయిలింగ్ కారణంగానే ఈ హత్య జరిగిందని ఎస్పీ సుకీర్తి మాధవ్ తెలిపారు. తెలిపారు. పిలిభిత్‌లోని గోమతి గురుద్వారా సమీపంలో నిందితురాలు అమన్‌దీప్ కౌర్‌ను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

భారత్‌లో పనిచేసేప్పుడుఇక్కడి రూల్సే పాటించాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ఏదైనా ఖాతాను బ్లాక్ చేస్తే.. ఎవరి అభ్యర్థన మేరకు, ఏ చట్టపరమైన కారణాల వల్ల ఆ ఖాతాను తొలగించారు అనే వివరాలను యూజర్లకు వెల్లడించేలా ఎక్స్ తీసుకువచ్చిన కొత్త నిబంధనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఏ సోషల్ మీడియా సంస్థ అయినా సరే, భారత్‌లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పుడు ఇక్కడి చట్టాలను కచ్చితంగా పాటించాల్సిందేనని పేర్కొంది. మరోవైపు, ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనల్లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ వ్యాప్తిపై కేంద్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఎలాంటి కంటెంట్‌నూ సహించేది లేదని మెటా సంస్థకు తేల్చి చెప్పింది. బాలల లైంగిక వేధింపుల మెటీరియల్(సీఎ?సఏఎం) వ్యాప్తికి కారణమయ్యే సోషల్ మీడియా వేదికలతో పాటు వ్యక్తులు చట్టపరమైన రక్షణ కోల్పోతారని హెచ్చరించింది.



వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలపై బీఆర్ఎస్ గళమెత్తుతుంది : హరీశ్‌రావు



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం తెలంగాణభవన్‌లో లైసెన్స్‌డ్ సర్వేయర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి డబ్బులు రాక, ఇల్లు గడువక, ఆర్థిక భారం పెరిగి లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.సర్వే చేయడం ద్వారా ఎకరాకు రూ.60 వస్తుందని, ఆ 60 రూపాయలు బండి పెట్రోల్‌కు కూడా సరిపోదని, అలాంటప్పుడు సర్వేయర్‌లు బతికేది ఎట్లా అని హరీశ్‌రావు ఆవేదన వెలిబుచ్చారు. సర్వేయర్‌ల సమస్యలపై తాము ప్రభుత్వంతో పోరాడుతామని చెప్పారు. సెప్టెంబర్ నెలలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, ఆ సమావేశాల్లో ఒకరోజు తాము లైసెన్స్‌డ్ సర్వేయర్‌ల సమస్యలపై గళమెత్తుతామని హామీ ఇచ్చారు. సర్వేయర్‌లు అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

వెనక్కి తగ్గిన తమిళనాడు సర్కారు.. 24 గంటల్లోనే విద్యాశాఖ ఆదేశాలపై యూ-టర్న్



చెన్నై: తమిళనాడు సర్కారు యూ-టర్న్ తీసుకున్నది. ఆదేశాలు ఇచ్చి 24 గంటలు గడవకముందే వెనుకడుగు వేసింది. ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు, యువత.. నిరసన ప్రదర్శనల్లో పాల్గొనరాదు అని మంగళవారం తమిళనాడు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సింథియా సెల్వి పి ఆ ఆదేశాలు జారీ చేశారు.ఆగస్టు 17వ తేదీన ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీల ప్రిన్సిపాళ్లకు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆందోళనల్లో పాల్గొనే విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ తన ఆదేశాల్లో పేర్కొన్నది.ప్రస్తుతం కాక్రోచ్ జనతా పార్టీ .. స్కూల్ ఠీక్ కరో అనే ప్రచారాన్ని నిర్వహిస్తున్నది. సీఎం విజయ్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై విమర్శలు వచ్చాయి. ఉన్నత విద్యాశాఖ, స్కూల్ విద్యాశాఖ, పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగం అన్నీ ప్రభుత్వ కాలేజీలపై వత్తిడి పెంచే అవకాశాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. నిరసనల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలను తక్షణమే అధికారులకు చర్చాలని విద్యాశాఖ తన ఆదేశాల్లో పేర్కొన్నది. అర్జెంట్ అన్న మార్క్‌తో ఉన్న లేఖలను ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీలకు తమిళనాడు విద్యాశాఖ పంపించింది. అయితే ఆ ఆదేశాలను ఇప్పుడు వెనక్కి తీసుకున్నారు.

నేను అద్దె కట్టుకోవాలి.. బీజేపీకి రాజీనామాపై షెహజాద్ పూనావాలా..

న్యూఢిల్లీ ,బీజేపీకి రాజీనామా చేసిన ఆ పార్టీ మాజీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన నిర్ణయానికి గల కారణాలను వెల్లడించారు. బీజేపీని వీడటం వెనుక రాజకీయ విభేదాలు లేవని, ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితుల కారణంగానే పార్టీ నుంచి తప్పుకున్నానని ఆయన స్పష్టం చేశారు. రాజీనామా అనంతరం తొలిసారి ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పరిస్థితులను వివరించారు పూర్తికాలం రాజకీయాల్లో కొనసాగడం వల్ల తన వ్యక్తిగత ఖర్చులను నిర్వహించడం కష్టంగా మారిందని పూనావాలా తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అధికార ప్రతినిధులకు లేదా కార్యకర్తలకు జీతాలు చెల్లించవని చెప్పారు. దీంతో ఇంటి అద్దె వంటి సాధారణ ఖర్చులను కూడా భరించడం కష్టంగా మారిందని వివరించారు. 'నేను నా ఇంటి అద్దె చెల్లించాలి. రోజువారీ ఖర్చులు చూసుకోవాలి' అని ఆయన తన పరిస్థితిని వివరించారు. పార్టీపై అసంతృప్తితో తాను ఈ నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు బీజేపీని వీడాలనే ఆలోచన తనకు అకస్మాత్తుగా రాలేదని పూనావాలా తెలిపారు. పార్టీకి రాజీనామా చేసి ప్రైవేటు రంగంలోకి తిరిగి వెళ్లడం గురించి 2024 నుంచి ఆలోచిస్తున్నానని చెప్పారు (కొన్ని వారాల క్రితం తాను మొదటిసారి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు పార్టీ నాయకత్వానికి తెలియజేశానని, ఆ సమయంలో పార్టీ పెద్దలు తనతో మాట్లాడారని వెల్లడించారు. అయితే ఈసారి మాత్రం తన నిర్ణయం తుది నిర్ణయమని స్పష్టం చేస్తూ బీజేపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులన్నింటికీ రాజీనామా చేసినట్లు తెలిపారు.




క్షేత్రస్థాయి కేడర్ పై జగన్ గురి



విజయవాడ, నెల్లూరు, ఆగస్టు 19, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయంగా మరోసారి ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నాన్ని వేగవంతం చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత కొంతకాలం పార్టీ కార్యాలయానికే పరిమితమైన ఆయన ఇటీవల వరుస పర్యటనలు చేపడుతున్నారు. ఈ పర్యటనలు కేవలం పార్టీ నేతలను పరామర్శించేందుకే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల పరిస్థితిని అర్థం చేసుకునేందుకు కూడా ఉపయోగపడుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.జగన్‌కు దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉంది. ఈ కాలంలో ఎదురైన విజయాలు, పరాజయాల నుంచి ఆయన ఎన్నో విషయాలు నేర్చుకున్నారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజల స్పందనను అంచనా వేయడంలో జగన్‌కు మంచి అవగాహన ఉందనే అభిప్రాయం ఆయన అనుచరుల్లో ఉంది. గత ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఫలితాలకు కేవలం ప్రభుత్వ వ్యతిరేకత మాత్రమే కారణం కాదని, సంస్థాగతంగా జరిగిన లోపాలు కూడా కీలక పాత్ర పోషించాయని వైసీపీ నాయకత్వం గుర్తించినట్లు తెలుస్తోంది.ఎన్నికల అనంతరం పార్టీ శ్రేణుల్లో కొంత నిరుత్సాహం కనిపించింది. పలువురు నాయకులు, కార్యకర్తలు రాజకీయంగా క్రియాశీలత తగ్గించుకోవడంతో క్షేత్రస్థాయిలో వైసీపీ బలహీనపడిందనే భావన ఏర్పడింది. ఈ నేపథ్యంలో జగన్ స్వయంగా ప్రజల్లోకి రావడం పార్టీ క్యాడర్‌కు కొత్త ధైర్యాన్ని ఇచ్చిందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర, కర్నూలు ప్రాంతాల్లో జగన్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఆయనను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడం పార్టీ నాయకుల్లో ఆసక్తిని పెంచింది. ఈ స్పందనను వైసీపీ నాయకత్వం రాజకీయంగా అనుకూల సంకేతంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో పార్టీకి పూర్తిగా ఆదరణ తగ్గిపోలేదని, సరైన కార్యక్రమాలతో తిరిగి బలపడే అవకాశం ఉందనే నమ్మకం కార్యకర్తల్లో ఏర్పడుతోందని సమాచారంఅయితే కేవలం జనసమీకరణతోనే రాజకీయ విజయాన్ని సాధించడం సాధ్యం కాదనే విషయం కూడా వైసీపీకి తెలుసని పరిశీలకులు అంటున్నారు. గతంలో జరిగిన సంస్థాగత లోపాలను సరిదిద్దడం, నియోజకవర్గ స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం పెంచడం, కార్యకర్తలను మళ్లీ చురుగ్గా పనిచేసేలా చేయడం కీలకంగా మారనుంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు పార్టీకి స్పష్టమైన కార్యాచరణ అవసరం.ఇదే సమయంలో జగన్ పర్యటనలు కూటమి పార్టీల్లో కూడా రాజకీయ చర్చకు కారణమవుతున్నాయని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న దశలో ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల్లో చురుగ్గా తిరగడం రాబోయే రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపవచ్చనే అంచనాలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే జగన్ పర్యటనలు వైసీపీకి రాజకీయంగా మళ్లీ చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ఇకపై కూడా ఇదే దూకుడును కొనసాగిస్తూ జిల్లాల వారీగా పర్యటనలు నిర్వహించాలని పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీని పునర్నిర్మించడమే లక్ష్యంగా జగన్ ముందుకు సాగితే, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరిన్ని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందిఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలి రోజే ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ అనుసరించిన వ్యూహాత్మక వైఖరి రాజకీయంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రజా సమస్యలపై పోరాడేందుకు దక్కిన అత్యున్నత రాజ్యాంగ వేదికైన శాసనసభను బహిష్కరించి, కేవలం శాసనమండలిలో డీఎస్సీపై వాయిదా తీర్మానం ఇవ్వడం ద్వారా ఆ పార్టీ తన బలహీనతను తానే బయటపెట్టుకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో ప్రజాప్రతినిధులుగా గొంతు విప్పాల్సిన 11 మంది ఎమ్మెల్యేలు సభకు రాకుండా ముఖం చాటేయడం పార్టీ ప్రజాస్వామిక విశ్వసనీయతను ప్రజల్లో తీవ్రంగా దెబ్బతీస్తోంది.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి గణాంకాలతో ప్రతిపక్ష వైఖరిని ఎండగడుతూ.. అసెంబ్లీకి వచ్చి డీఎస్సీ సహా ఏ అంశంపైనైనా చర్చించాలని పదేపదే విసిరిన సవాల్‌కు వైఎస్సార్‌సీపీ నుంచి అత్యంత పేలవమైన స్పందన వచ్చింది. సభలో ఉన్న ప్రజాప్రతినిధులెవరూ ఆ సవాల్‌ను స్వీకరించే సాహసం చేయకపోగా, సభకు వచ్చే అర్హతే లేని మాజీ మంత్రి పేర్ని నాని బయట మీడియా ముందుకొచ్చి తాను చర్చకు వస్తానని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచేసింది. ఎన్నికైన 11 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్కరూ లోకేష్ సవాల్‌ను ఎదుర్కొనేందుకు ముందుకు రాకపోవడం పార్టీలోని నాయకత్వ లోపాన్ని స్పష్టం చేస్తోంది.ప్రజా సమస్యలపై సభలో నిలదీయకుండా గురువారం నాటి ప్రెస్ మీట్‌కు వాయిదా వేసుకోవడం ద్వారా ప్రతిపక్షం తనకు తానే రాజకీయంగా మరింత ఆత్మరక్షణలో పడింది. అప్పటివరకు అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం నిరాటంకంగా ప్రతిపక్ష వైఫల్యాలను, గత ఐదేళ్ల పాలనా లోపాలను ఎండగడుతూనే ఉంటుంది. శాసనసభ రికార్డుల్లో నమోదయ్యే అధికారిక చర్చలకు ఉండే రాజ్యాంగబద్ధమైన విలువ, మీడియా పాయింట్ల వద్ద లేదా పార్టీ కార్యాలయాల్లో పెట్టే ప్రెస్ మీట్లకు ఎప్పటికీ ఉండదనే ప్రాథమిక పార్లమెంటరీ సూత్రాన్ని వైఎస్సార్‌సీపీ విస్మరించడం చర్చనీయాంశంగా మారింది.ప్రజాస్వామ్యంలో అధికార పక్షం తప్పులను ఎత్తిచూపేందుకు దక్కిన సంఖ్యాబలాన్ని సద్వినియోగం చేసుకోకుండా, కేవలం మైకు ఇవ్వలేదనో లేక ప్రతిపక్ష హోదా రాలేదనో సాకులు చెబుతూ సభా వేదికల నుంచి పారిపోవడం ప్రజల్లో మరింత చులకన భావాన్ని పెంచుతుంది. ప్రెస్ మీట్లు, సోషల్ మీడియా పోస్టులతో కేవలం తమ సొంత కేడర్‌ను మాత్రమే సంతృప్తిపరచగలరు తప్ప, శాసనసభ వేదికగా ప్రజలకు జవాబుదారీతనాన్ని చాటుకోలేరు. ఈ పార్లమెంటరీ వ్యూహాత్మక తప్పిదాలను సరిదిద్దుకోకపోతే ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ రాజకీయ మనుగడ మరింత క్లిష్టతరంగా మారే ప్రమాదం ఉంది

పెట్టుబడుల వేటలో నెంబర్ 2 గా ఏపీ

విజయవాడ, ఆగస్టు 19,ఏపీలో కూటమి ప్రభుత్వం మరో రికార్డు సృష్టించింది. దేశంలోకి వస్తున్న కొత్త పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంలో గణనీయంగా తన పనితీరు మెరుగుపరుచుకుంది. ప్రముఖ జాతీయ బిజినెస్ పత్రిక బిజినెస్ స్టాండర్డ్స్ ప్రాజెక్టు టుడే నివేదికల ఆధారంగా విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో జాతీయస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. గత రెండేళ్ల వ్యవధిలో పెట్టుబడుల ర్యాంకింగ్స్‌లో తొమ్మిదో స్థానం నుంచి.. ఏడు స్థానాలకు ఎగబాకి ద్వితీయ స్థానంలో నిలవడం విశేషం. ఇది నిజంగా గొప్ప విషయం. గడిచిన రెండేళ్లలో ఈ పురోగతి సాధించడం గొప్ప పరిణామం. కూటమి ప్రభుత్వానికి ఇది ఊతం ఇచ్చే విషయం.వైసిపి 2024 వరకు అధికారంలో ఉంది. ఆ ఏడాది ముగిసిన ఆర్థిక సంవత్సరంలో.. అంటే 2024 ఏప్రిల్ నాటికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ప్రభుత్వం దేశంలో తొమ్మిది వ స్థానంలో నిలిచింది. ఆ తదుపరి ఏడాది ఆర్థిక సంవత్సరంలో క్రమేపి వనితీరు మెరుక్కు పరుచుకుంటూ వచ్చింది. ఇప్పుడు తాజాగా టాప్ 10 జాబితాలో రెండో స్థానంలో నిలవడం విశేషం. పారిశ్రామిక వాతావరణం, ప్రభుత్వ పాలసీల్లో వచ్చిన విప్లవాత్మక మార్పుల వల్లే ఈ గణనీయమైన పురోగతి సాధ్యమైంది.పారిశ్రామిక పెట్టుబడులను సాధించడంలో మహారాష్ట్ర ముందంజలో కొనసాగుతోంది. ఇప్పుడు దాని తర్వాత స్థానం ఏపీ దక్కించుకోవడం విశేషం. ఇతర అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను తట్టుకొని ఈ స్థానంలో నిలబడడం అనేది గొప్ప విషయం. రాజస్థాన్ మూడో స్థానంలో ఉండగా.. గుజరాత్ నాలుగో స్థానంలో నిలిచింది. ఒడిస్సా 5వ స్థానంలో ఉండడం గమనించదగ్గ విషయం. అయితే పారిశ్రామికంగా ఎంతో ముందు వరుసలో ఉండే పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కంటే ఏపీ చాలా వేగంగా పెట్టుబడులను ఆకర్షించిందని అర్థం అవుతోంది.అయితే పెట్టుబడులను ఆకర్షించడంలో మాత్రం ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాత్ర ఉంది. ఒకవైపు ప్రభుత్వాన్ని నడుపుతూనే.. పెట్టుబడులను ఆకర్షించడం కోసం వీరు చేసే ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. తరచూ విదేశీ పర్యటనలు, అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు వెళ్లడం.. ఇలా చాలా రకాల ప్రయత్నాలు ఫలితమే పారిశ్రామిక పెట్టుబడుల సాధనలో రెండో స్థానం. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్,, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సిస్టం సమర్థవంతంగా పనిచేయడం వల్లే అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. తొమ్మిదవ స్థానంలో ఉన్న ఏపీని రెండో స్థానంలో నిలపడంలో కూటమి ప్రభుత్వం సక్సెస్ కనిపిస్తోంది. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తోంది..



బలపడుతున్న అనుమానాలు...

పవన్ గైర్హాజరుపై సోషల్ మీడియా

విజయవాడ, ఆగస్టు 19, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం, టీడీపీ–జనసేన సోషల్ మీడియా గ్రూపుల మధ్య నడుస్తున్న సైలెంట్ వార్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో కొన్ని కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకాకపోవడం, టీడీపీ–జనసేన సోషల్ మీడియా గ్రూపుల మధ్య నడుస్తున్న సైలెంట్ వార్ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పవన్ కల్యాణ్ కేబినెట్ సమావేశం, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం , రాజ్‌భవన్‌లో గవర్నర్ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమానికి దూరంగా ఉండటాన్ని వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. కూటమిలో విభేదాలు మొదలయ్యాయని ప్రచారం ప్రారంభించిందిఅగ్రనాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పరస్పర గౌరవంతోనే ముందుకు సాగుతున్నప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా కిందిస్థాయి కార్యకర్తలు, సానుభూతిపరుల మధ్య వివాదాలు ముదురుతుండటం ప్రతికూల అంశంగా మారింది. స్థానిక నియోజకవర్గాల్లో ప్రాధాన్యత, పనుల కేటాయింపులు, పోస్టింగ్స్ విషయంలో టీడీపీ–జనసేన శ్రేణుల మధ్య అసంతృప్తులు కనిపిస్తున్నాయి. ఒకరినొకరు టార్గెట్ చేసుకుంటూ పోస్టులు పెట్టుకోవడం ప్రత్యర్థులకు మంచి ఆయుధంగా మారుతోంది. అయితే ఈ సోషల్ మీడియా రచ్చను అరికట్టేందుకు ఇప్పటికే ఇరు పార్టీల అధినాయకత్వాలు హెచ్చరికలు జారీ చేస్తూ పరిస్థితిని కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తున్నాయి.వైసీపీ శ్రేణులు కూటమి దెబ్బతిందని ఎంత ప్రచారం చేస్తున్నప్పటికీ, సాధారణ ప్రజల్లో గానీ, ఓటర్లలో గానీ ఈ కథనాలపై విశ్వసనీయత కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన భారీ విజయం కూటమి పునాది ఎంత బలంగా ఉందో స్పష్టం చేసింది. ప్రభుత్వపరంగా కీలక నిర్ణయాలు, సంక్షేమ పథకాల అమలు, అమరావతి పునర్నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక అంశాల్లో చంద్రబాబు–పవన్ కల్యాణ్ ఇద్దరూ ఒకే మాటపై నడుస్తున్నారు. కాబట్టి కొన్ని చిన్న చిన్న గైర్హాజరులు , సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా కూటమి బంధం బలహీనపడిందని వారు ఆనందపడే ప్రయత్నం చేస్తోంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూటమికి అసలైన సవాలుగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల విజయాన్ని క్షేత్రస్థాయిలో నిలబెట్టుకోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సంపూర్ణ సమన్వయం అవసరం. గ్రామ స్థాయిలో స్థానాల సర్దుబాటు, నామినేషన్ల ఖరారు విషయంలో ఇరు పార్టీల మధ్య ఎలాంటి ఘర్షణ వాతావరణం రాకుండా చూసుకోవడమే అధినేతలకున్న పెద్ద టాస్క్. కింది స్థాయి క్యాడర్‌ను ఒకే వేదికపైకి తెచ్చి పోటీకి దించగలిగితే కూటమి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించవచ్చు. పవన్ కల్యాణ్ గైర్హాజరుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడాలంటే ఇరు పార్టీలు మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది.

భోగాపురంలో బాదుడే...బాదుడు

విజయనగరం, ఆగస్టు 19, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యాయి. నిన్నటి నుంచి పూర్తిస్థాయిలో రాకపోకలు ప్రారంభం కాగా.. తొలిరోజు 26 విమాన సర్వీసులు నడిచాయి. అయితే తొలి రోజు ప్రయాణికులకు కష్టాలు తప్పలేదు. విశాఖ నగరం నుంచి 20 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. మరోవైపు ప్రతి అరగంటకు ఒక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. కానీ ప్రతి రెండు గంటలకు ఒకసారి బస్సులు నడిచినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. పైగా భోగాపురంలో ఆర్టీసీ బస్సులను ఆపేందుకు వీలుగా ఏర్పాట్లు చేయలేదు. ఇంకోవైపు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాంగణంలో చార్జీల బాదుడు అధికంగా ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా కమర్షియల్ వెహికల్ ఎంట్రీ, వెయిటింగ్ పేరుతో భారీగా చార్జీలు వసూలు చేస్తుండడం వివాదాలకు దారితీస్తోంది. ఒక డ్రైవర్ విమానాశ్రయం సిబ్బందిని నిలదీస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చింది.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికులను తీసుకొచ్చాడు ఓ క్యాబ్ డ్రైవర్. అయితే ఆ డ్రైవర్ నుంచి సిబ్బంది ఏకంగా 600 రూపాయల కమర్షియల్ టాక్స్, వెయిటింగ్ ఛార్జ్ డిమాండ్ చేయడంతో డ్రైవర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రయాణికులను విమానాశ్రయంలో దించేందుకు 700 రూపాయలు తీసుకున్నానని.. కానీ విమానాశ్రయం లోపలికి ప్రవేశించగానే 600 రూపాయలు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించాడు. ఇది ఎంత మాత్రం న్యాయం కాదని.. నిబంధనల పేరుతో క్యాబ్ డ్రైవర్లను నిలువునా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియో విపరీతంగా ట్రోల్ అవుతోంది.వాస్తవానికి విమానాశ్రయం డిస్నే బోర్డు పై పొందుపరిచిన పార్కింగ్, వెయిటింగ్ ఫీజుల ను మాత్రమే తీసుకోవాలి. అయితే ఈ డిస్నేలో సైతం భారీగా చార్జీలు కనిపిస్తున్నాయి. అయితే తాము చెప్పినట్టుగా 600 రూపాయలు ఇవ్వాల్సిందేనని ఎయిర్పోర్ట్ సిబ్బంది డిమాండ్ చేయగా.. సదరు డ్రైవర్ మాత్రం ఇచ్చేందుకు అంగీకరించలేదు. తనకు న్యాయం జరిగే వరకు కారును ఇక్కడి నుంచి కదిలించేది లేదని భీష్మించుకుని కూర్చున్నాడు.

బయటకొస్తున్న గ్రూప్ వన్ చిట్టా...

కడప, ఆగస్టు 19,ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో నిరుద్యోగ నియామకాల అంశం తీవ్ర రాజకీయ దుమారానికి దారితీస్తోంది. డీఎస్సీ నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరగలేదని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, వైఎస్ఆర్సీపీ దీనిని ప్రధాన అస్త్రంగా చేసుకుని నిరసనలకు దిగుతోంది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్–1 నియామకాల మూల్యాంకన అక్రమాలపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు సమర్పించిన నివేదికలో షాకింగ్ నిజాలు బయటపడటంతో వైఎస్ఆర్సీపీ ఇబ్బందుల్లో పడుతోంది. గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనంలో తీవ్రమైన ఉల్లంఘనలు, సీసీటీవీల తొలగింపు, నియమావళికి విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులతో వ్యాల్యుయేషన్ చేయించడం, ఓఎంఆర్ షీట్ల రీ–ప్రింటింగ్ వంటి అక్రమాలు జరిగినట్లు సిట్ విచారణలో ఆధారాలు లభించాయి. ఒక్క నిర్ణయం వెనుక నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, నిర్దిష్ట అభ్యర్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు వ్యవస్థీకృత ప్రణాళిక నడిచిందని ఫోరెన్సిక్ ఆధారాలు చెబుతున్నాయి.సాధారణంగా నంబర్–1 స్థాయి రిక్రూట్‌మెంట్ స్కామ్‌లలో ఏజెన్సీలు నిబంధనలు ఉల్లంఘించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు లేదా బోర్డు సభ్యుల పాత్రపై దృష్టి సారిస్తాయి. గ్రూప్–1 వ్యవహారంలో నాటి ఏపీపీఎస్సీ కార్యదర్శి మరియు సంబంధిత ఉన్నతాధికారుల నిర్ణయాలపై ఇప్పటికే విచారణ సాగింది. అయితే, ఎలాంటి పొలిటికల్ గ్రీన్ సిగ్నల్ లేకుండా అంత పెద్ద వ్యవస్థాత్మక మార్పులు, ఓఎంఆర్ షీట్ల ప్రైవేటీకరణ లాంటి చర్యలు జరగడం అసాధ్యమనే వాదన బలంగా ఉంది.కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని కేవలం ఒక విభాగానికి సంబంధించిన రిక్రూట్‌మెంట్ లోపంగా చూడటం లేదు. వైఎస్ఆర్సీపీ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం , నాటి ముఖ్య నాయకుల సూచనలతోనే ఈ నియామకాల నిబంధనల్లో మార్పులు చేశారన్న కోణంలో సాక్ష్యాధారాలు సేకరిస్తే, విచారణ రాజకీయ నేతల దాకా వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. గతంలో సిఐడి దర్యాప్తులో ఐఏఎస్ అధికారులను ప్రశ్నించినప్పుడు కొందరు ఉన్నతాధికారులు ఉన్నత స్థాయి ఒత్తిళ్ల వల్లే నిబంధనలు మార్చామని పరోక్షంగా చెప్పడం ఐఏఎస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ప్రస్తుత డీఎస్సీపై పోరాటం చేయడం ద్వారా నిరుద్యోగుల మద్దతు కూడగట్టాలని చూస్తున్న వైఎస్ఆర్సీపీ గ్రూప్–1 దర్యాప్తు ఒక పెద్ద అడ్డంకిగా మారింది. మా హయాంలో సుదర్శన చక్రంలా పారదర్శకంగా మార్చాం అని చెప్పుకుంటున్నా, హైకోర్టు ఆదేశాలు , సిట్ నివేదిక వైఎస్ఆర్సీపీ వాదనను బలహీనపరుస్తున్నాయి. ఈ కేసు తీవ్రతరం అయితే, ప్రతిపక్ష నాయకులు రాజకీయంగా మరింత రక్షణలోకి వెళ్లాల్సి వస్తుందిఈ నివేదిక ఆధారంగా కోర్టు ఇచ్చే ఆదేశాలు అత్యంత కీలకం కానున్నాయి. కేవలం అడ్మినిస్ట్రేటివ్ అధికారులు మాత్రమే కాకుండా నాటి విధాన నిర్ణేతలు, ప్రభుత్వ సలహాదారులు కూడా విచారణ ఎదుర్కోవాల్సి రావచ్చు. ఇది వైఎస్ఆర్సీపీలోని అగ్రనాయకత్వానికి ఊహించని రాజకీయ ప్రతిబంధకంగా మారనుంది. ఏపీలో రాజకీయం ఇప్పుడు రిక్రూట్‌మెంట్లు, స్కామ్‌ల చుట్టూ తిరుగుతోంది. గ్రూప్–1 అక్రమాల బాధ్యతను అధికారులపై మాత్రమే నెట్టివేసి ముగిస్తారా లేక సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుందా అన్నది రాబోయే రోజుల్లో సిట్ ఇచ్చే తుది ఛార్జ్‌షీట్‌తో తేలనుంది.

జోగి రమేష్ ఎపిసోడ్ ...బతుకు జట్కాబండి సీరియల్

విజయవాడ, ఆగస్టు 19, రాజకీయాల్లో మైకుల ముందు నిలబడి ప్రత్యర్థులపై ఊగిపోతూ బూతులు అందుకోవడంలో స్పెషలిస్టులు అయిన జోగి ఫ్యామిలీ కుటుంబనభ్యులు ఇప్పుడు సొంత ఇంటి పంచాయతీలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో జరుగుతున్న తాజా పరిణామాలు ఇప్పుడు సరిగ్గా ఏదో టీవీ ఛానల్ బతుకు జట్కా బండి పంచాయితీని తలపిస్తున్నాయి. కొడుకు వైవాహిక జీవితం, కోడలితో వివాదాలు, కుటుంబ సమస్యలు మీడియాకెక్కడంతో.. ఆ కుటుంబం బయటకు వచ్చి తలెత్తుకోవడం కష్టంగా మారుతోంది.కుమారుడి ఆరోగ్య పరిస్థితి, వ్యక్తిగత బలహీనతలు, కోడలు మేఘన చేసిన ఆరోపణలు ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చి బహిరంగ చర్చనీయాంశంగా మారాయి. ఇలాంటి అత్యంత సున్నితమైన వ్యక్తిగత సంక్షోభం ఎదురైనప్పుడు.. పరువు ప్రతిష్టలు ఉన్న కుటుంబాలు బాధితులతో చడీచప్పుడు కాకుండా సామరస్యపూర్వకంగా రాజీ చేసుకుని గుట్టుగా వ్యవహారాన్ని సర్దుబాటు చేసుకోవడం సహజం. కానీ, ఇక్కడ సీన్ రివర్స్ అయింది. నష్టనివారణ చర్యలు చేపట్టాల్సింది పోయి, ఆస్తిపాస్తులు, నగదు లావాదేవీలు, ఎదురు ఆరోపణల పేరిట రచ్చను మరింత పెద్దది చేసుకుంటూ కూర్చోవడం చూస్తుంటే కాలికి బురద అంటితే కడుక్కోవాల్సింది పోయి మొహం నిండా రాసుకున్నట్టు ఉందనే కామెంట్లు సోషల్ మీడియాలో పేలుతున్నాయి.దాది కిందట జోగి రమేష్ తన కుమారుడు రాజీవ్ కు సూర్యాపేటకు చెందిన మేఘనతో వివాహం చేయించారు. అయితే ఏడాది పాటు తనను కుటుంబ సభ్యులు ఇబ్బంది పెట్టారని మేఘన ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. పోలీసులు గృహహింస కింద కేసు నమోదు చేశారు. అయితే ఇటీవల ఇరు కుటుంబాలు కొంతమంది పెద్దలతో కలిసి సమావేశమైనట్లు తెలుస్తోంది. అయితే జోగి రాజీవ్ తన తల్లిదండ్రులను తప్పుపడుతూ కొన్ని వ్యాఖ్యలు చేశారు. తరుణ్ వైట్ వాష్ చేసి పెళ్లికి ఒప్పించారని ఆయన చెబుతుండగా.. మరోవైపు మేఘన తనకు ఏడాది పాటు నరకం చూపించారని.. చంపేందుకు ప్రయత్నించారంటూ ఆరోపించారు. అయితే ఇరు కుటుంబాల వారు చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఎవరు తీసారో తెలియదు కానీ ఈ వీడియోలు మీడియాకు అందాయి. దీంతో సోషల్ మీడియా కూడా కూస్తుండగా.. ప్రధాన మీడియాలో సైతం కథనాలు వస్తున్నాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మంత్రిగా పని చేశారు జోగి రమేష్. రాజకీయంగా చాలా దూకుడుగా ఉండేవారు. ప్రత్యర్థులపై వ్యక్తిగతంగా విమర్శలు చేసేవారు. ఇప్పుడు ఆయన కుటుంబ వ్యవహారం బయటకు రావడంతో పెద్ద ట్రోలింగ్ అవుతోంది సోషల్ మీడియాలో.. అయితే కోడలు మేఘన పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో ఇదంతా రాజకీయ కుట్రగా అభివర్ణించారు జోగి రమేష్. అయితే ఇప్పుడు నేరుగా వారి మధ్య జరిగిన పంచాయితీ బయటకు రావడం.. అటు కుమారుడు సైతం తిరగబడటం? కోడలు తరుపు కుటుంబ సభ్యులు సైతం కార్నర్ చేస్తుండడంతో జోగి రమేష్ ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అయితే గతంలో ఆయనతో పాటు కుమారుడు చేసిన వ్యాఖ్యలను జోడిస్తూ.. కర్మ రిటర్న్ అంటూ ఎక్కువ మంది వ్యాఖ్యానిస్తున్నారు.ఒకప్పుడు నియోజకవర్గంలో చక్రం తిప్పి, ప్రత్యర్థుల ఇళ్లపైకి దండయాత్రలు చేసిన డాంబికాలు ఇప్పుడు సొంత ఇంటి సమస్యను పరిష్కరించుకోలేని నిస్సహాయత ముందు తేలిపోయాయి. కోడలి కుటుంబం చేస్తున్న ఆరోపణలు, పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కడం, ప్రెస్ మీట్లలో పరస్పర నిందారోపణలు చేసుకోవడం వల్ల జోగి కుటుంబ పరువు బజారున పడటం తప్ప పైసా ప్రయోజనం కనిపించడం లేదు. అధికారం ఉన్నప్పుడు చూపిన తెగింపు, చేస్తోందిరాజకీయాల్లో ప్రత్యర్థులు చేసే విమర్శల కంటే.. సొంత చేజేతులా రోడ్డున పడేసుకున్న పరువు వల్ల వెనుక నవ్వుకునే నవ్వులే ఎక్కువ చేటు తెస్తాయి. పోవాల్సిన పరువు ఇప్పటికే పోయింది, మిగిలిన కాస్త ఇజ్జత్ అయినా కాపాడుకోకపోతే ఈ'ఫ్యామిలీ డ్రామా ఎపిసోడ్లు మరింత నాని ప్రజల్లో జోగి ఫ్యామిలీని ఒక కమెడియన్ గ్రూప్‌గా మిగిల్చే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా మీడియా కెమెరాల ముందు డ్రామాలు ఆపి, నలుగురిలో నవ్వులపాలు కాకుండా చాపకింద నీరులా ఈ వివాదానికి తెరదించకపోతే? జోగి వెనుక సొంత పార్టీ నేతలే గుసగుసలాడుకుంటూ నవ్వుకోవడం ఖాయం.

స్పోర్ట్స్ గ్యాలరీ

కోహ్లీ సలహాలు నా జీవితాన్నే మార్చేశాయి: ఇంగ్లండ్ క్రికెటర్

టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ క్లోహీకి సామాన్యులతో పాటు సెలబ్రిటీల్లో కూడా అభిమానులు ఉన్నారు. అంతేకాక అతడు ఎంతో మందికి యువ ప్లేయర్లకు స్ఫూర్తిగా నిలిచాడు. ఇక అంతర్జాతీయ, దేశవాళీ, ఇతర లీగ్స్ సమయంలో తన సహచరులకు విలువైన సలహాలు ఇచ్చేవాడు. ఈ క్రమంలోనే కోహ్లీ సలహాలతో తమలో మార్పులు వచ్చిందని అనేక మంది యువ క్రికెటర్లు తెలిపారు. తాజాగా ఇంగ్లండ్ యువ క్రికెటర్ కూడా కింగ్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. మరి.. ఆ ప్లేయర్ ఎవరు, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...ఓ ఇంటర్నేషనల్ ఛానల్‌తో ఇంగ్లండ్ యువ క్రికెటర్ జార్డన్ కాక్స్ మాట్లాడుతూ.. కోహ్లీ గురించి పలు విషయాలను వెల్లడించాడు. ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅఃఁ) తరపున తుది జట్టులో ఆడే అవకాశం దక్కలేదని, అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో విరాట్‌తో గడిపిన క్షణాలు తన జీవితాన్నే మార్చేశాయని కాక్స్ వెల్లడించారు.క్రికెట్‌లో పెద్ద మ్యాచులు, అరంగేట్రం సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో కోహ్లీ తనకు అద్భుతమైన సలహా ఇచ్చాడని కాక్స్ తెలిపాడు. జీవితంలో ఒక్కసారే అరంగేట్రం వస్తుందని, మన కష్టపడిన వారి త్యాగాలను గుర్తుంచుకుని మైదానంలో ప్రతిభను చాటుకోమని కోహ్లీ ధైర్యం చెప్పినట్లు అతడు గుర్తుచేసుకున్నాడు.న్యూజిలాండ్‌తో జరగాల్సిన తన తొలి టెస్ట్ మ్యాచ్‌కు కేవలం మూడు రోజుల ముందు



గాయపడటంతో కాక్స్ మానసికంగా కుంగిపోయాడు. ఆ సమయంలో ఇక క్రికెట్ ఆడలేనేమోనని భయపడిన తనకు కోహ్లీ చెప్పిన మాటలు ధైర్యాన్ని ఇచ్చాయని కాక్స్ తెలిపాడు. మైదానంలో కోహ్లీ ఎంత దూకుడుగా ఉంటాడో, బయట అంతకంటే వినయంగా, దయ ఉంటాడని అతడు పేర్కొన్నాడు. మైదానంలో అగ్రెసివ్‌గా ఉంటూనే, బయట వారితో ఎలా ప్రవర్తించాలనేది కోహ్లీని చూసి నేర్చుకున్నానని కాక్స్ వెల్లడించాడు.

హాకీ ప్రపంచకప్.. భారత మహిళలకు తొలి విజయం

ఆమ్‌స్టెల్వీన్(నెదర్లాండ్స్): హాకీ ప్రపంచకప్‌లో భారత మహిళా జట్టు తొలి విజయం నమోదు చేసింది. మంగళవారం సౌతాఫ్రికా విమెన్స్ టీమ్‌తో జరిగిన పూల్‌డి మ్యాచ్‌లో భారత్ 61 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. ఒలింపిక్ రజత పతక విజేత చైనాతో జరిగిన ఆరంభ మ్యాచ్‌ను భారత్ 22తో డ్రాగా ముగించిన సంగతి తెలిసిందే. ఇక సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మాత్రం భారత మహిళలు ఆకాశమే హద్దుగా చెలరేగి పోయారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి జట్టుపై పైచేయి సాధించారు. 11వ నిమిషంలో సునేలిత భారత్‌కు తొలి గోల్ సాధించి పెట్టింది. 17వ నిమిషంలో నవ్‌నీత్ కౌర్, 25వ నిమిషంలో సుశీలా చాను చెరో గోల్ చేయడంతో భారత్ 30 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సెకండ్ హాఫ్‌లో కూడా భారత్ దూకుడుగా ఆడింది. వరుస దాడులతో ప్రత్యర్థి జట్టును ఉక్కిరిబిక్కిరి చేసింది. 38వ నిమిషంలో దీపిక, 44వ నిమిషంలో లాల్‌రెమ్సియామి, 45వ నిమిషంలో రాణా సాక్షిలు భారత్‌కు గోల్స్ అందించారు. ఇక సౌతాఫ్రికా తరపున ఏకైక గోల్‌ను కైలా డి వాల్ సాధించింది. ఇక చివరి వరకు ఆధిపత్యం చెలాయించిన భారత్ ఘన విజయం అందుకుంది.



జాతీయ క్రీడా పురస్కారాల లిస్ట్ వచ్చేసింది: తెలంగాణ నుంచి- తండ్రికి తగ్గ తనయ

దేశంలో అత్యున్నత క్రీడాకారులకు ఏటా అందించే నేషనల్ స్పోర్ట్స్ అవార్డుల జాబితా విడుదల అయింది. కొద్దిసేపటి కిందటే కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ దీన్ని విడుదల చేసింది. విజేతల జాబితాను అధికారికంగా ప్రకటించింది. క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన అథ్లెట్లు, కోచ్‌ల కృషిని ప్రోత్సహించేందుకు ఈ పురస్కారాలను ఏటా అందజేస్తారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఈప్రతిష్ఠాత్మక అవార్డులను ఖరారు చేసింది. క్రీడా రంగంలో స్థిరంగా రాణిస్తూ అంతర్జాతీయ వేదికల భారత జెండాను రెపరెపలాడించిన అథ్లెట్లకు అర్జున అవార్డులను అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో వచ్చిన ఆన్‌లైన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రతినిధుల కమిటీ ఈ తుది జాబితాను సిద్ధం చేసింది. ఈ ఏడాది అర్జున అవార్డు గ్రహీతల జాబితాలో వివిధ రకాల క్రీడలకు సమాన ప్రాధాన్యత దక్కడం విశేషం. ఈ మూడు రాష్ట్రాలకు బీజేపీ ఇన్ ఛార్జీల నియామకం: ఆ ఆయువుపట్టుపై బ్యాడ్మింటన్ లో తెలంగాణ నుంచి పుల్లెల గాయత్రి గోపీచంద్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆమెతో పాటు కేరళకు చెందిన బ్యాడ్మింటన్ డబుల్స్ ప్లేయర్ ట్రీసా జాలీకి ఈ పురస్కారం దక్కింది. చెస్, షూటింగ్, పారా అథ్లెటిక్స్ విభాగాల నుంచి పలువురు యువ చాంపియన్లు ఈ జాబితాలో నిలిచారు. మహమ్మద్ అజ్మల్- అథ్లెటిక్స్, తేజస్విన్ శంకర్- అథ్లెటిక్స్, ప్రియాంక గోస్వామి- అథ్లెటిక్స్, త్రిషా జాలీ- బ్యాడ్మింటన్, పుల్లెల గాయత్రి గోపీచంద్- బ్యాడ్మింటన్, నరేందర్- బాక్సింగ్, విదిత్ సంతోష్ గుజరాతీ- చెస్.. అర్జున అవార్డులను దక్కించుకున్నారు. ంశ్రీబనీ ఖీవజీట భారత్ ను చూసి నేర్చుకోండి- అర్జంట్ గా ఆ బిల్లు తీసుకురండి వీరితో పాటు దివ్య జితేంద్ర దేశ్‌ముఖ్- చెస్, ధనుష్ శ్రీకాంత్- డెఫ్ షూటింగ్, లాల్‌రెమ్‌సియామి- హాకీ, రాజ్‌కుమార్ పాల్- హాకీ, సుర్జీత్- కబడ్డీ, పూజ- కబడ్డీ, రుద్రాన్ష్ ఖండేల్వాల్- పారా షూటింగ్, ఏక్తా భ్యాన్- పారా అథ్లెటిక్స్, అరవింద్ సింగ్- రోయింగ్, అఖిల్ షెరాన్- షూటింగ్.. అర్జున అవార్డులకు ఎంపికైన వారిలో ఉన్నారు. బంగారంలో బంపర్ లాభాలు ఫుట్‌బాల్ కు దశాబ్దాలుగా చేసిన విశేషమైన సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు లైఫ్‌టైమ్ పురస్కారానికి అరుమై నాయగం ఎంపికయ్యారు. క్రియాశీల క్రీడల నుంచి విరమించుకున్నప్పటికీ, యువతలో క్రీడలను ప్రోత్సహించేందుకు నిరంతరం కష్టపడే సీనియర్ క్రీడాకారులను గౌరవించడానికి ఈ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తారు. లంచం అడగటంలో దేశంలోనే టాప్ 2లో ఉన్న శాఖలు అంతర్జాతీయ స్థాయిలో భారత పతాకాన్ని సగర్వంగా ఎగురవేయడానికి క్రీడాకారుల వెనుక ఉండి నడిపించే కోచ్ లకు కేంద్ర ప్రభుత్వం ద్రోణాచార్య అవార్డు గౌరవిస్తోన్న విషయం తెలిసిందే. ద్రోణాచార్య అవార్డుకు ఎంపికైన వారిలో పర్వీర్ సింగ్- అథ్లెటిక్స్, ఛోటే లాల్ యాదవ్- బాక్సింగ్, నేహా నందకుమార్ చవాన్- షూటింగ్ ఉన్నారు. వీరితో పాటు బాక్సింగ్ లో ధర్మేంద్ర సింగ్ యాదవ్, రెజ్లింగ్ లో వీరేందర్ కుమార్ కు ద్రోణాచార్య లైఫ్‌టైమ్ పురస్కారం లభించింది. రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ విభాగంలో ఈ సారి పుణెలోని ఆర్మీ పారా ఒలింపిక్ నోడ్ ఎంపికయింది.



శ్రీలంకపై భారత్ ఘన విజయం



గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. 372 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 206 పరుగులకే ఆలౌటైంది. దీంతో 165 పరుగుల తేడాతో టీమిండియా గెలిచింది. రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మానవ్ సుతార్ ఫైఫర్ (6/55) నమోదు చేశాడు.శ్రీలంక బ్యాటర్లలో సోనాల్ దినుష (84), ధనంజయ డి సిల్వా (59) హాఫ్ సెంచరీలతో పోరాడినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 6, ప్రసిద్ధ్ కృష్ణ 2.. సిరాజ్, జడేజా చెరో వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 462 పరుగులు చేయగా.. శ్రీలంక 284 పరుగులకే పరిమితమైంది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 193 పరుగులు చేసింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో లంక 206 పరుగులు రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి మానవ్ సుతార్ 10 వికెట్లు పడగొట్టాడు. ఇక రెండో టెస్టు ఆగస్టు 22 నుంచి 27 వరకు కొలంబో వేదికగా జరగనుంది.

నేడు భారత్, పాక్ పోరు.. మరోసారి తెరపైకి 'కరచాలనం'



క్రీడ ఏదైనా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య పోరు అంటే ఆ క్రేజ్ వేరే ఉంటాది. ఎలాంటి టోర్నీ అయినా సరే.. ఈ రెండు జట్లు తలపడుతున్నాయంటే ప్రత్యేకమైన బజ్ ఉంటుంది. ఈ దాయాదీల ఆటకు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందంటే అతిశయోక్తి లేదు. అలాంటి భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య నేడు పోరు జరగనుంది. హాకీ ప్రపంచ కప్2026లో భాగంగా ఈ రెండు జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో కరచాలనం అంశం మరోసారి తెరపైకి వచ్చింది.ఉగ్రవాదాన్ని పెంచుతుందంటూ పాకిస్థాన్ తీరుపై భారత్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. దీంతో వారితో క్రీడల్లో ద్వైపాక్షికంగా ఎలాంటి సంబంధాలు లేవు. అంతర్జాతీయ వేదికలపై మినహా.. మరెక్కడా పాల్గొనడం లేదు. గతేడాది ఏప్రిల్ లో పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత ఇంటర్నేషనల్ వేదికలపై పాక్ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు కూడా భారత క్రీడాకారులు నిరాకరిస్తున్నారు. ఇదే సూత్రాన్ని క్రికెట్‌కు మాత్రమే కాకుండా.. హాకీ విషయంలోనూ పాటించేందుకు భారత ఆటగాళ్లు సిద్ధమయ్యారు. తమకు కరచాలనం కంటే మ్యాచ్‌లో విజయం సాధించడమే ముఖ్యమని స్పష్టం చేశారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ తప్పనిసరిగా గెలవాలి. ఇదే సమయంలో భారత్ మ్యాచ్ గెలవకున్నా.. కనీసం డ్రా చేసుకున్నా సరిపోతుంది. భారత్ తన తొలి మ్యాచ్‌లో వేల్స్‌పై గెలిచింది. అలానే రెండో పోరులో ఇంగ్లండ్ చేతిలో ఓడింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ 6, భారత్ 3, వేల్స్, పాకిస్థాన్ చెరొక పాయింట్‌తో ఉన్నాయి. టాప్ -2లో ఉండే జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తాయి.


మూడో స్థానంపై చర్చలను కొట్టిపడేసిన పడిక్కల్



శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో వన్‌డౌన్ బ్యాటర్‌గా వచ్చిన దేవదత్ పడిక్కల్(167) అద్భుతమైన శతకం చేశాడు. దీంతో దాదాపు రెండేళ్ల తర్వాత భారత తరపున టెస్టుల్లో వన్ డౌన్ బ్యాటర్ సెంచరీ చేశాడు. సాయి సుదర్శన్ గాయం కారణంగా దూరం కావడంతో వచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కంటే ముందు జరిగిన వార్మప్ మ్యాచ్‌లోనూ పడిక్కల్ సెంచరీతో మెరిశాడు. దీంతో మూడో స్థానంలో అద్భుతమైన ప్లేయర్ దొరికాడని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అంతేకక కొందరు అయితే సాయి సుదర్శన్‌తో పడిక్కల్‌ను పోలుస్తున్నారు.వన్‌డౌన్ బ్యాటింగ్ విషయంలో వస్తున్న చర్చలపై పడిక్కల్ స్పందిస్తూ... తాను ఇలాంటి రేస్‌కు దూరంగా ఉంటానని.. అవకాశం వచ్చినప్పుడు ఏ స్థానంలోనైనా నిరూపించుకోవడానికి సిద్ధమని స్పష్టం చేశాడు. మూడో స్థానం తనకు సుదీర్ఘం కాలం వచ్చేసినట్లు బయట చాలా చర్చ సాగుతోందని, కానీ, తనకు అలాంటివి ఇష్టం ఉండదని తెలిపాడు. ఎప్పుడు, ఏ స్థానంలో అవకాశం వచ్చినా సిద్ధంగా ఉంటానని, అంతేకానీ, ఎంపిక గురించి తనకు ఎలాంటి ఆందోళన లేదని పడిక్కల్ వెల్లడించాడు.పోటీ ఎక్కువ ఉన్న సమయంలో ఇక్కడ ఆటే కొలమానమని, మనం బాగా ఆడకపోతే జట్టులో కొనసాగడం కష్టమని క్రీడల్లోనే కాదు.. ఉద్యోగంలోనూ అంతేని పేర్కొన్నాడు. సరైన ప్రదర్శన ఇవ్వకపోతే అవకాశాలు రావని, ఛాన్స్ వస్తే మాత్రం పరుగులు చేసేందుకు వందశాతం ప్రయత్నిస్తామని, అలా చేస్తే మరిన్ని మ్యాచులు ఆడొచ్చని తెలుసని పడిక్కల్ తెలిపాడు.

తండ్రైన ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మాక్స్‌వెల్

ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మాక్స్‌వెల్ అభిమానులతో ఓ గుడ్‌న్యూస్ షేర్ చేసుకున్నాడు. అతడి సతీమణి వినీ రామన్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఇదే విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మాక్స్‌వెల్ వెల్లడించాడు. తాను రెండోసారి తండ్రి అయ్యానని, వినీ పాప క్షేమంగా ఉన్నారని పేర్కొన్నాడు. దీంతో తోటి క్రికెటర్లు, క్రీడా ఫ్రాంచైజీలు, అభిమానులు మాక్స్‌వెల్ శుభాకాంక్షలు తెలిపారు. 2013లో భారత సంతతికి చెందిన వినీ రామన్, మాక్స్‌వెల్ తొలిసారి పరిచయం అయ్యారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహం పెరిగి.. అది కాస్త ప్రేమగా మారింది. 2017లో తమ బంధాన్ని ప్రకటించి.. 2020లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఆ తర్వాత 2022లో వివాహం చేసుకున్నారు. మెల్‌బోర్న్ వేదికగా వినీ- మాక్సీ వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జంటకు 2023లో తొలి సంతానంగా కొడుకు జన్మించాడు. అతడికి లోగాన్ మార్వెరిక్ మాక్స్‌వెల్ అని నామకరణం చేశారు. తాజాగా కుమార్తె జన్మించగా.. ఆమెకు మియా మాక్స్‌వెల్‌గా పేరు పెట్టిన మాక్స్ వెల్ దంపతులు తెలిపారు.



సినిమా

సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్‌కు హోస్ట్‌గా హీరోయిన్ సమంత

– ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ పొందిన కుకింగ్ ఫార్మాట్‌కు తమిళ నేటివిటీతో సరికొత్త రూపం.. సోనీ విఖా, సోనీ లివ్‌లో ఆహారం, రుచులు, భావోద్వేగాలు, అనుబంధాలను సెలబ్రేట్ చేయడానికి తమిళ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చెందిన పలువురు ప్రముఖులను ఒక్కచోటికి తీసుకొస్తున్న సమంత రూత్ ప్రభు –

సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా తాజాగా 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్'ను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ కుకింగ్ ఫార్మాట్‌ను తమిళ ప్రేక్షకుల కోసం సోనీ విజా, సోనీ లివ్‌లో స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు హోస్ట్ చేస్తుండటం విశేషం.

సెలబ్రిటీలు, ఫుడ్, కాంపిటీషన్.. ఈ మూడు ప్రపంచాలను ఒకే దగ్గరకి తీసుకొస్తూ 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్' రూపొందుతోంది. తమిళ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు తొలిసారి సెట్స్ నుంచి కిచెన్‌లోకి అడుగుపెట్టి.. కఠినమైన వంటలకు సంబంధించిన సవాళ్లు, ఊహించని ట్విస్టులు, ఒత్తిడిని ఎదుర్కోబోతున్నారు. ప్రేక్షకులను మెప్పించడంతో పాటు.. ప్రతి ఛాలెంజ్‌లో విజయం సాధించేలా రుచికరమైన వంటకాలను తయారు చేస్తూ తమ టాలెంట్‌ను నిరూపించుకోబోతున్నారు.



ఘనంగా "సాఎ3" మూవీ టీజర్ లాంచ్



సామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత (రాను బొంబాయికి రాను సాంగ్ ఫేమ్) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సాఎ3". ఈ చిత్రాన్ని లక్ష్మి కృష్ణ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.2గా నిర్మాత వి. విజయ నిర్మిస్తున్నారు. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో "సాఎ3" సినిమా టీజర్ చ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్ బాస్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో

సింగర్, బిగ్ బాస్ ఫేమ్ రాము రాథోడ్ మాట్లాడుతూ – "సాఎ3" సినిమా టీజర్ నాకు బాగా నచ్చింది. సామ్రాట్, లిఖిత, డీమోన్ పవన్ తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో వాళ్లు పోటా పోటీగా నటించారని అనిపిస్తోంది. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అన్నారు.

నటుడు సంజయ్ తుమ్మ మాట్లాడుతూ – "సాఎ3" సినిమా టీజర్ చాలా బాగుంది. డైరెక్టర్ కృష్ణ మాయ, ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. నేను డీమోన్ పవన్ నటనకు అభిమానిని. ఆయన ఫ్యూచర్ లో మంచి పేరు తెచ్చుకుంటారు. ఒక మెగాస్టార్ చిరంజీవి, మహేశ్ బాబు, నాని లా పేరు తెచ్చుకుంటాడని నమ్మకంగా చెప్పగలను. అన్నారు.

నటి హారిక మాట్లాడుతూ – ఈ సినిమాలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. నేను ఈ పాత్రలో మెప్పించగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కృష్ణ మాయ కి థ్యాంక్స్. ఆయనకు సినిమా అంటే చాలా ప్యాషన్. పొద్దుటి నుంచి రాత్రి వరకు అదే ప్యాషన్ తో ఎనర్జీతో వర్క్ చేస్తుంటారు. సామ్రాట్ తన క్యారెక్టర్ లో నటించారు అనేకంటే జీవించారు అని చెప్పాలి. మా సినిమా టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్ననాను. త్వరలో రిలీజ్ కు వస్తున్న సినిమాను కూడా సపోర్ట్ చేయాలని కోరుతున్నా. అన్నారు.

నటి రీతు చౌదరి మాట్లాడుతూ – ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉంది. "సాఎ3" సినిమా టీజర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. టీజర్ లో లవ్ అండ్ లైఫ్ గురించి చూపించారు. నా దృష్టిలో లైఫ్ లో ఎలా కష్టాలు ఉంటాయో లవ్ లో కూడా ఉంటాయి. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ వెళ్తేనే హ్యాపీగా ఉంటాం. టీజర్ లాగే సినిమా కూడా మంచి రెస్పాన్స్ తెచ్చుకోవాలని టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. మా పవన్ ఈ చిత్రంతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ – కృష్ణ మాయ సినిమా పట్ల ప్యాషన్ ఉన్న టెక్నీషియన్. నేను ప్రొడ్యూస్ చేసిన అన్ని సినిమాలకు వర్క్ చేశాడు. నటుడిగా, ఆర్ట్ డైరెక్టర్ గా నా మూవీస్ కు పనిచేశాడు. ఎంత కష్టమైన వర్క్ అయినా చేస్తాడు. సినిమా అంటే అతనికి అంత ఇష్టం. గతంలో రైల్వే స్టేషన్ అనే సినిమా చేశాడు. ఈ సినిమాతో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా.య టీజర్ చాలా బాగుంది. పవన్ కు ఈ సినిమా మంచి పేరు తేవాలి. అతన్ని చూస్తుంటే దుల్కర్ సల్మాన్ లా అనిపిస్తాడు. "సాఎ3" సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

హీరో డీమోన్ పవన్ మాట్లాడుతూ – మా "సాఎ3" సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన అతిథులు అందరికీ థ్యాంక్స్. నా స్నేహితులు చాలా మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విష్ చేయడం ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో హీరోగా నటించే అవకాశం కల్పించిన కృష్ణ మాయ గారికి థ్యాంక్స్. సినిమా పట్ల ఆయనకు మంచి విజన్ ఉంది. ప్రేక్షకులందరినీ ఎంగేజ్ చేసే ఒక మంచి మూవీని ఆయన మన ముందుకు తీసుకురాబోతున్నారు. నా కో ఆర్టిస్ట్స్ సామ్రాట్, లిఖితతో వర్క్ చేయడం మంచి ఎక్సిపీరియన్స్ ఇచ్చింది. టీజర్ లాగే సినిమా కూడా మీ అందరినీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాను. అన్నారు.

హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ – నేను కూడా మీతో పాటే "సాఎ3" సినిమా టీజర్ చూస్తున్నాను. టీజర్ చాలా బాగుంది. మా మూవీలో సాంగ్స్ కూడా బాగా వచ్చాయి. ఈ కథ చెబుతున్నప్పుడే ఎలాగైనా ఈ సినిమాలో నటించాలి అనేంత ఇష్టం ఏర్పడింది. మేమంతా సినిమాలో ఇంత బాగా ఇన్వాల్వ్ అయి చేశామంటే అందుకు మా డైరెక్టర్ కృష్ణమాయ కారణం. సినిమా బిగినింగ్ నుంచి ఎండ్ వరకు కంప్లీట్ గా ఎంగేజ్ చేసేలా ఉంటుంది. ఈ చిత్రంతో ప్రేక్షకుల ఆదరణ, అభిమానం పొందుతాననే నమ్మకం ఉంది. మీ అందరి సపోర్ట్ మా సినిమాకు ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో సామ్రాట్ మాట్లాడుతూ – నన్ను ఇప్పటిదాకా మన మూవీస్ లో లవర్ బాయ్ లా, చాక్లెట బాయ్ లా, ఫియాన్సే లా, డబ్బున్న కుర్రాడిలా చూపించారు. అలాంటి క్యారెక్టర్స్ ఎక్కువగా వస్తుండేవి. ఒకే తరహా పాత్రలు చేస్తున్ననానే ఫీల్ నాలో ఉండేది. అలాంటి టైమ్ లో కృష్ణ మాయ ఈ సినిమా స్టోరీ చెప్పాడు. కథ వింటున్నప్పుడు ఇంటర్వెల్ తర్వాత ఏమవుతుంది అనే క్యూరియాసిటీ కలిగింది. "సాఎ3"లో నన్ను త్రివిక్రమరాజు పాత్రలో కొత్తగా చూస్తారు. నేను ఇలాంటి క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. రియల్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని రూపొందిస్తున్న చిత్రమిది. ఈ సినిమా నాకు రీలాంఛ్ లాంటిది అనుకోవచ్చు. ప్రేక్షకులు నన్ను ఈ క్యారెక్టర్ లో ఇష్టపడతారని ఆశిస్తున్నాను. ఇలాంటి మంచి మూవీ చేసే అవకాశం కల్పించిన డైరెక్టర్ కృష్ణ మాయకు థ్యాంక్స్. మా మూవీ టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. అన్నారు.

ప్రొడ్యూసర్ వి. విజయ మాట్లాడుతూ – మా మూవీ టీజర్ లాంఛ్ ఈవెంట్ కు అతిథులుగా వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సుధావల్లి, నాగవర్ధిని మాకు ఎంతో సపోర్ట్ చేశారు. మీ అందరి సపోర్ట్ తో ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని ప్రొడ్యూస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

డైరెక్టర్ కృష్ణమాయ మాట్లాడుతూ – సినిమా ప్రొడక్షన్ ఎలా చేయాలి అనేది నేను అశోక్ కుమార్ గారిని చూసి నేర్చుకున్నా. ఆయన నాకు గురువు. సినిమా దర్శకత్వం రామ్ గోపాల్ వర్మ, మణిరత్నం గారి దగ్గర వర్క్ చేసినప్పుడు తెలుసుకున్నాను. మా ఆర్టిస్టులు సామ్రాట్, పవన్, లిఖిత ముగ్గురూ అద్భుతంగా నటించారు. మూవీ క్లైమాక్స్ లో సామ్రాట్ పర్ ఫార్మెన్స్ చూడాల్సిందే. అలాగే లిఖిత ఎలాంటి పర్ ఫార్మెన్స్ కావాలన్నా చేసి చూపించింది. ఆమె నటనకు ఆశ్చర్యపోయాను. పవన్ నిజంగా గొప్ప పర్ ఫార్మర్. ఆయనకు ఫ్యూచర్ లో మంచి పేరొస్తుంది. నేనే మరో సినిమాకు ఆయనను లాక్ చేశా. తర్వాత పవన్ అంత ఈజీగా దొరకడు. ఈ సినిమాను అన్ని విషయాల్లో సక్సెస్ ఫుల్ గా తీసుకెళ్తున్నాం. ఇది టీజర్ మాత్రమే సినిమాలో ఇంకా స్ట్రాంగ్ కంటెంట్ చూస్తారు. త్వరలోనే మా చిత్రాన్ని గ్రాండ్ గా రిలీజ్ కు తీసుకొస్తాం. అన్నారు.

నటీనటులు – సామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత, హారిక, తదితరులు

పైట్ మహా' మూవీ ట్రైలర్ రిలీజ్

సునీల్, అఖిల్ ఉడ్డెమారి, ప్రధాన పాత్రల్లో డా. శ్రీవాణి గోపిచంద్, వైష్ణవి, సిద్ధార్థ్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఫైట్ మహా". కలలు నిజమైతే నిజం ఎవరిది అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు ఆనంద్ చంద్ర. న్యూ ఐ మూవీస్ ఎల్ ఎల్ పీ బ్యానర్ పై ఏవీఎస్ రాజు, ఆర్ కుమార్ రాజు, ఆనంద్ చంద్ర నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేతుల మీదుగా గత నెల విడుదల చేసిన టీజర్ అద్భుతమైన స్పందన వచ్చింది, మిలియన్ ప్లస్ వ్యూస్ తో ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. కాగ ఈ రోజు 2 నిమిషాల 20 సెకండ్స్ నిడివిగల ట్రైలర్ విడుదల చేసారు. ఈ చిత్రం ఆగస్టు 21 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ప్రొడ్యూసర్ ఏవీఎస్ రాజు మాట్లాడుతూ – "దర్శకుడు ఆనంద్ చంద్ర ఈ కథ చెప్పినప్పుడు మా అందరికీ బాగా నచ్చింది. కథే ఈ సినిమా నిర్మించేందుకు మమ్మల్ని ఇన్స్ పైర్ చేసింది. డైరెక్టర్ మాకు కథ ఎంత బాగా చెప్పాడో అంతే బాగా రూపొందించాడు. వైజాగ్, కేరళ, హైదరాబాద్ లో ఈ సినిమాను చిత్రీకరించాం.ఈ సినిమా పోస్టర్ లో కేవలం ఇద్దరు సునీల్, అఖిల్ ఉడ్డెమారి కనిపించినా ఘమారు 40 మంది నటీ నటులు ఈ చిత్రం లో అలరించనున్నారు. జూలై నెలలో టీజర్ మా రాము చేతులమీదుగా విడుదల చేసాము మిలియన్ ప్లస్ వ్యూస్ తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం" అన్నారు.

డైరెక్టర్ ఆనంద్ చంద్ర మాట్లాడుతూ – " 'ఫైట్ మహా' లో మేము చూపించిన స్లీప్ వాకింగ్ అనే కాన్సెప్ట్ చాలా యునిక్ గా వుంటుంది. గతంలో ఇలాంటి కాన్సెప్ట్ తో సినిమాలు వచ్చినా, మన తెలుగు ప్రేక్షకులకు మాత్రం ఈ చిత్రంలోని కాన్సెప్ట్ కొత్తగా ఉంటుందని నమ్మకం ఉంది. ఈ చిత్రం ఒక వినూత్నమైన సైకాలజికల్ థ్రిల్లర్. కలలు, మానసిక రుగ్మత, విధి, అపరాధ భావన, ఎక్కడో దాగి ఉన్న నిజాల చుట్టూ తిరిగే ఈ కథ. 'మహా' అనేది మా మూవీలో మెయిల్ లీడ్ క్యారెక్టర్ పేరు. ఆయన తన జీవితంతో ఫైట్ చేస్తుంటాడు. అందుకే ఫైట్ మహా అనే టైటిల్ మా మూవీకి పెట్టాం. లైఫ్ లో నిరాశ, నిస్పృహలతో ఏ విషయాన్నీ అయినా వదిలిపెట్టకూడదు. నిత్యం పోరాడుతూనే ఉండాలి అనే మంచి సందేశం ఈ సినిమాలో చూపిస్తున్నాం." అన్నారు.



నటీనటులు – సునీల్, అఖిల్ ఉడ్డెమారి, డా. శ్రీవాణి గోపిచంద్, వైష్ణవి, సిద్ధార్థ్, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, దీపక్ కేశవ్, కృష్ణంరాజు (జోగి బ్రదర్స్), జబర్దస్త్ శాంతి కుమార్, ఆయేషా, హరీష్, పూర్ణ శ్రీ, మాస్టర్ రోహన్, మాస్టర్ జొన్న, హేమంత్ బాలాజీ, పద్మ వెంకట్, కందకట్ల, లక్ష్మి, సుమ రెడ్డి, నాగురిశ్లోకం, అభ భాయి జి. కల్యాణ్, మహేంద్రనాథ్, శ్రీ, పి.రామచంద్ర రాజు, ఏవీఎస్ రాజు, రోహిత్ కన్న, మధు యాదవ్, దాసరి శ్రుతి, అర్జున్, ఎం సీతరామశాస్త్రి, భవానీ శంకర్, మంజుల రాథోడ్

ఇరుముడి.. పాజిటివ్ దారిలో స్పీడ్ బ్రేకర్లు?

రవితేజ 'ఇరుముడి' రిలీజ్‌కు ఇంకా నాలుగు రోజులే ఉంది. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ మాత్రం సినిమాకు మంచి దారినే వేసింది. ముఖ్యంగా ట్రైలర్‌లో రవితేజను రెగ్యులర్ మాస్ క్యారెక్టర్‌కు దూరంగా తండ్రిగా చూపించడం, కూతురు సెంటిమెంట్‌తో పాటు అయ్యప్ప దీక్షను కథలో భాగం చేయడం ఫ్యామిలీ ఆడియన్స్‌లో ఆసక్తి పెంచింది.దీనికి తోడు ఆదివారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో 'మల్లెపూల పల్లకి' పాటను కూడా బయటకు తీసుకొచ్చారు. జి.వి.ప్రకాశ్ ఈ పాటకు పాత భక్తి టచ్‌ను అలాగే ఉంచే ప్రయత్నం చేశాడు. రిలీజ్‌కు ముందు చివరి నాలుగు రోజుల్లో ఈ పాట ఎంత వరకు జనాల్లోకి వెళ్తుందో చూడాలి. సినిమా ఫ్యామిలీ, ఎమోషన్ వైపు వెళ్తుందనే ఇమేజ్‌ను మరింత బలంగా తీసుకెళ్లడానికి టీమ్‌కు ఇదొక మంచి ఛాన్స్.అయితే అదే ఈవెంట్ నుంచి సినిమాతో సంబంధం లేని రెండు మాటలు ఇప్పుడు ఎక్కువగా తిరుగుతున్నాయి. అజయ్ ఘోష్ రవితేజ గురించి మాట్లాడుతున్న సమయంలో ఉత్సాహంలో ఒక బూతు పదం జారిపోయింది. వెంటనే రవితేజ కూడా దానిపై సరదాగా స్పందించాడు. ఈ క్లిప్ సోషల్ మీడియాలో జెట్ స్పీడ్ లో చక్కర్లు కొట్టేసింది. గంటల పాటు జరిగిన ఈవెంట్‌లో సినిమా గురించి చెప్పిన విషయాల కంటే ఇలాంటి చిన్న వీడియోలకే ఎక్కువ రీచ్ రావడం ఇప్పుడు కొత్తేమీ కాదు.ఇంకో క్లిప్‌లో చిన్నారి నక్షత్రతో రవితేజ సరదాగా మాట్లాడిన విధానం మీద కూడా రెండు రకాల రియాక్షన్స్ కనిపిస్తున్నాయి. ఆయనకు ఆ చిన్నారితో ఉన్న చనువు, సినిమాలో తండ్రీకూతుళ్లుగా ఏర్పడిన బాండింగ్‌ను చూసి ఆ మాటను



పెద్దగా తీసుకోవాల్సిన అవసరం లేదని కొందరు ఫ్యాన్స్ అంటున్నారు. మరోవైపు పబ్లిక్ స్టేజ్ మీద చిన్నారిని ఉద్దేశించి అలాంటి పదాలు అవసరమా అని ప్రశ్నించే వాళ్లూ ఉన్నారు.ట్రైలర్‌తో వచ్చిన పాజిటివ్ టాక్, రవితేజ కొత్త క్యారెక్టర్, ఫ్యామిలీ ఎమోషన్ గురించి మాట్లాడాల్సిన టైమ్‌లో ఈ రెండు క్లిప్స్ పక్కదారి పట్టించాయి. అయితే సోషల్ మీడియా కాంట్రవర్సీ కనిపించిన ప్రతిసారీ అది సినిమా బాక్సాఫీస్‌ను ప్రభావితం చేస్తుందని కూడా చెప్పలేం. 'ఇరుముడి'కి అసలు లెక్క థియేటర్‌లోనే తేలుతుంది. ఇప్పటివరకు కంటెంట్ వైపు వచ్చిన బజ్ సినిమాకు ప్లస్. ఈవెంట్‌లో వచ్చిన మాటలు చిన్న స్పీడ్ బ్రేకర్లుగా మారాయా, లేక రెండు రోజుల్లోనే సోషల్ మీడియా నుంచి మాయమైపోతాయా అన్నది చూడాలి.

Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844